





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 6, సెప్టెంబర్, 2025





- విలవిలలాడుతున్న నిండు ప్రాణం
- ఐసీయూలో ప్రాణాలతో పోరాడుతున్న హస్సేన్
- కమిషన్ల కోసం ప్రాణంతో ఆటలా..?

# ఆర్ఎంపీ నిర్లక్ష్యం...


వివరాలు 2 లో..




**అశ్వారావుపేట ఆర్సి, సూర్య (మేజర్‌న్యూస్) –** అశ్వారావుపేటలో ఆర్ఎంపీ నిర్లక్ష్యం కారణంగా ఒక యువకుడి ప్రాణం ప్రమాదంలో పడింది. కడుపు నొప్పితో బాధపడుతున్న హస్సేన్ అనే వ్యక్తికి వైద్యం చేయించేందుకు కుటుంబ సభ్యులు ఆర్ఎంపీని ఇంటికి పిలిపించారు. మొదట ఇచ్చిన ఇంజెక్షన్లు కొంత ఉపశమనాన్ని కలిగించగా, నొప్పి మళ్లీ పెరగడంతో ఒకే రాత్రిలో మూడు సార్లు ఇంజెక్షన్లు చేశాడు. దీంతో పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు హస్సేన్‌ను సత్తుపల్లి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స చేసిన తరువాత సమస్య తీవ్రంగా ఉందని, తమ వల్ల కాదని స్పష్టం చేశారు.



నాణ్యమైన పనులతో నగరంలో

# సమర్థవంతమైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు.

- శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి ప్రతిపాదనలు అందించాలి
- ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి
- ఖమ్మం నగరంలోని 57వ డివిజన్‌లో పర్యటించి శిథిలావస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాల భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్


2వ పేజీలో...




# డ్రైనేజీ నిర్మాణమేది?

**వైరా రూరల్(సూర్య న్యూస్) :** మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో వైరా మధిర ప్రధాన రహదారి నుండి నేరుగా పల్లె ప్రకృతి వనానికి వెళ్లే ప్రధాన రహదారి ఇది. ఈ రహదారికి మురుగు కాలువ నిర్మించాలని స్థానికులు ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలంలో వర్షం వరద నీటితో ప్రధాన రహదారి మొత్తం జలమయంగా మారుతుంది. దీంతో స్థానికులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఇళ్లల్లో వాడుకున్న నీరు కూడా ప్రధాన రహదారి పైకి చేరుతుందని స్థానికులు అంటున్నారు. ఈ రహదారికి ఇరువైపులా మురుగు కాలువ నిర్మించి తమ వెతలు తీర్చాలని కోరుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# కార్మికహక్కులు రక్షిస్తేనే కొమురయ్యకు మనమిచ్చే ఘననివాళి

- సింగరేణి కార్మికుడు అనుభవించే ప్రతిహక్కు కొమరయ్య పోరాట ఫలమే
- కొమురయ్య పోరాట స్ఫూర్తితో హక్కులు కాలరాసే కేంద్రంపై ఉద్యమించాలి
- వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెంలో ఘనంగా కొమరయ్య 29వ వర్ధంతి



# మధిర రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా సుంకర సీతారాం ఎన్నిక

సీతారాంకి పలువురు అభినందనలు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుంటే.. ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు : సీతారాం

**మధిర, సూర్య (మేజర్ న్యూస్) :** జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వంపై పోరాడే అందుకు వెనకాడ బోమన్నారు. మధిర రిజిస్టర్ క్లబ్ ఉపాధ్యక్షుడు సుంకర సీతారాం. శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, అధికారులు, ఉద్యోగులు సుంకర సీతారాం ఎన్నికను స్వాగతిస్తూ పలువురు అభినందనలు తెలిపారు.


2లో..


# భద్రాద్రిలో ప్రేమ జంట ఆత్మహత్య




- భద్రాచలంలో ఓ ప్రవేట్ లాడ్జిలో ప్రేమ జంట బలవన్మరణం..
- పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్న బాలిక, యువకుడు
- లాడ్జి గదిలో నుండి అరుపులు రావడంతో గమనించిన సిబ్బంది
- పురుగుమందు తాగి స్పాట్ లోనే చనిపోయిన యువకుడు రవి
- ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మైనర్ బాలిక సైతం మృతి
- మృతుడు ఏపీలోని ఏలూరు జిల్లాకు చెందిన రవిగా గుర్తింపు...
- మృతురాలు బాలిక భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం పాములపల్లిగా గుర్తింపు....
- గతంలో రవి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు
- ఇటీవలే బెయిల్ పై బయటకు వచ్చిన రవి


2లో

## మధిర రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా సుంకర సీతారాం ఎన్నిక

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ, నా ఎన్నికలకు సహకరించిన అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, వినోద్, గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు, అట్లూరి సాంబిరెడ్డి, క్లబ్ కమిటీ బృందానికి, నాకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నారని వారే నాకు మొదటి గురువులు అని అన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్నో ఆర్టికల్స్ రాశానని కొన్నిటికి స్పందన దొరికింది అని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించుకుంటే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదన్నారు.తక్షణమే జర్నలిస్టులసమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కార్మికహక్కులు రక్షిస్తేనే కొమురయ్యకు మనమిచ్చే ఘననివాళి









**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్నసాధించుకున్న హక్కులను రక్షించుకుంటూ, నూతన హక్కులు సాదించుకుంటేనే యూనియన్ కొమురయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని, ఆ దిశగా యూనియన్ కార్యకర్తలు కార్మికుల పక్షాననిలబడి పోరాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం రుద్రంపూర్ ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని కొనియాడారు. సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్థిపలికించాడని కొనియాడారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించినపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. నేటి పాలకులు, యాజమాన్యాలు తిరోగమనరీతిలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణవైపు పయనిస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని, వారి విధానాలకు చరమగీతం పాడటానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలు, ఉద్యమాల్లో కార్మికులు పాల్గొని సింగరేణి సంస్థను కాపాడుకోవాలని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రంపై తిరగబడి హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు జి వీరాస్వామి, వైవి రావు, జి వీరాస్వామి, వంగ వెంకట్, వి. మల్లికార్జున్, ఎస్ వి రమణమూర్తి, ఎస్ సుధాకర్, జె గట్టయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కిష్టాఫర్, ఎస్ నాగేశ్వర్రావు, సముద్రాల సుధాకర్, హుమాయూన్, కృష్ణయ్య, సందెబోయిన శ్రీనివాస్, తోట రాజు, కొమురయ్య కుటుంబ సభ్యులు డాక్టర్ శైలజ, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పనులతో నగరంలో సమర్థవంతమైన సేవలు అందించాలి





మొదటి పేజీ తరువాయి

తాగునీరు, విద్యుత్, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకొని పోకుండా ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వికలాంగుల కాలనీలో శిధిలావ్యస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాలను పరిశీలించారు. అక్కడే వున్న ఇంగ్గీష్ మీడియం ప్రాధమిక పాఠశాల భవనం ను తొలగించి మొత్తం స్థలంలో ఆధునికమైన ప్లే స్కూల్, అంగన్వాడి కేంద్రం, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడానికి, కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియంలోని స్థానిక పిల్లలకు విద్యా బోధనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని అన్నారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్ధార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో ప్రేమ జంట ఆత్మహత్య

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి పుణ్యక్షేత్రం లో ఓ ప్రైవేటు లాడ్జిలలో ప్రేమ జంట ఆత్మహత్య సంఘటన కలకలం రేపింది. భద్రాచలం పట్టణంలో కరట్ట సమీపంలో ఉన్న ఒక ప్రైవేటు లాడ్జిలో ప్రేమ జంట పురుగుల మందు తాగి బలవన్మరణా కి పాల్పడింది. ప్రేమకు కుటుంబ సభ్యులు అడ్డువస్తున్నారనే ఉద్దేశంతోనే 15 ఏండ్ల స్వాతి, 36 ఏండ్ల రవి పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నట్లు తెలులిసింది. ముగ్గురు పిల్లలు ఉన్న నడిక పటి రవి, బాలికను మభ్యపెట్టాడా, మోసం చేశాడో ఏదేమైనా ఆయన మాయ మాటలు నమ్మి బాలిక ఈ ఘాతానికి పాల్పడిందని తెలిసింది. గురువారం రాత్రి భద్రాచలంలో ఉన్న ఓ ప్రైవేటు లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నారు. శుక్రవారం ఉదయం అపస్మారక స్థితిలో ఉన్న ఆ ఇద్దరిని గమనించిన లాడ్జింగ్ సిబ్బంది వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.సమాచార అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు.అప్పటికే పురుగుల మందు సేవించిన ఈ జంటను లాడ్జి నిర్వాహకులు హుటాహుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించే ప్రయత్నం చేశారు.అప్పటికే మృతుడు ఏలూరు జిల్లా కుకునూరు మండలం పెదరాయి గూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా వైద్యులు గుర్తించారు.. వైద్యం అందించే ప్రాణాలు కాపాడే ప్రయత్నం వైద్యులు చేశారు. అయినప్పటికీ అప్పటికే రవి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారణ చేశారు.మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం పాములపల్లి గ్రామానికి చెందిన బాలికకు వైద్యం అందించి బ్రతికించే ప్రయత్నం చేశారు. పురుగుమందు సేవించిన ఆ బాలిక అప్పటికే విసమించడంతో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించి చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం రావి గూడెం కు చెందిన రవికి వివాహము జరిగింది. భార్య,ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లు కూడా సమాచారం. మృతురాలు స్వాతికి ఐదేళ్లగా రవితో పరిచయం ఏర్పడింది.. తరచు వారు ఇద్దరూ దూర బంధువులు కావడంతో అశ్వాపురం మండలం పాములపల్లి గ్రామము నుండి ఏలూరు జిల్లా రాయి గూడెంకు వెళ్లి కొంత కాలము అక్కడ గడపడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో వారి ఇద్దరి మధ్య అది జంట్రా ప్రేమగా మారింది. స్వాతి ఒకవైపు మైనర్ కావడం అతను మేజర్ కావడం రవికి భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉండడంతో ఆమెను మభ్యపెడుతూ తరచూగా ఆమెతో ఫోన్లో మాట్లాడుకుంటూ గడపడం జరిగింది. ఇది కాస్త ఇద్దరి కుటుంబాలకు తెలియడంతో మృతురాలు స్వాతి కుటుంబ సభ్యులు అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో నిందితుడైన రవి పై పోలీసు లు పోక్సో చట్టం కింద అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. జైలు జీవితాన్ని అనుభవించి కొద్ది కాలం క్రితం రవి బెయిల్ మీద బయట ప్రపంచానికి వచ్చాడు. మళ్లీ ప్రేమ ప్రయాణం నడిపించాడు. బాలిక ఈ విషయములో కుటుంబ సభ్యులు రవిని అనేక మార్లు హెచ్చరించారు. అయినా స్వాతి వారిద్దరు ఫోన్లో మాట్లాడుకుంటూ తరచు కలుసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోక్సో చట్టం కింద పెట్టిన కేసు వాయిదాల న్యాయవిచారణకు హాజరు కాకపోవడంలేదని కూడా అతనిపై పోలీసులు అరెస్టు వారెంట్ కూడా జారీ చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో ఇటు కుటుంబ సభ్యులు పోలీసులు కూడా తమ ప్రేమను అర్థం చేసుకోవడం లేదని ఈ ఘాతానికి పాల్పడినట్లు తెలుస్తుంది.మృతుడైన రవి, మృతురాలు స్వాతి బాడీలను ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం జరిగిన తర్వాత కుటుంబ సభ్యులకు పంపించే ప్రయత్నంలో ఉన్నామని పోలీసులు చెప్తున్నారు.. భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు అయితే మైనర్ అయిన బాలిక ప్రేమ జంటకు ఎందుకు ఆ ప్రైవేట్ లాడ్జి ఆశ్రమం కల్పించిందనే కోణంలో పూర్తి సమాచారం సేకరిస్తున్నారు.. ఇకపోతే భద్రాద్రి పుణ్యక్షేత్రంలో ప్రైవేటు లాడ్జిలు పెద్ద మొత్తం గా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారేయని, డబ్బుల కోసం వివరాలు సేకరించకుండానే అడిగినంత డబ్బు ఇచ్చిన వారికి లాడ్జిలుఅద్దె కు ఇస్తూ డబ్బే ప్రధాన లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రైవేట్ లాడ్జిలు పూర్తిగా రూల్స్ కు విరుద్ధంగా నిర్వహిస్తు అద్దెలకు ఇవ్వడంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, ప్రైవేటు లాడ్జిల నిర్వాహకులపై పోలీసుల పర్యవేక్షణ ఎంతైనా అవసరమని ఇటువంటి అఘాత్యాలు భవిష్యత్తులో జరగకుండా చూడాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

## ఆర్ఎంపీ నిర్లక్ష్యం...

మొదటి పేజీ తరువాయి

అనంతరం కుటుంబ సభ్యులు హాస్సేన్‌ను ఇంటికి తీసుకువచ్చి అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించగా, అక్కడి వైద్యులు ఎండోస్కోపీ, స్కానింగ్ వంటి పరీక్షలు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు హాస్సేన్‌ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళు తుండగా ఆ ఆర్ఎంపీ కూడా వాహనంలో ఎక్కి వెళ్లాడు. మార్గమంతా నిశ్శబ్దంగా ఉన్న అతను ఖమ్మం చేరుకునే సరికి ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూడరని, తనకు తెలిసిన ప్రైవేట్ ఆసుపత్రిలోనే చేర్పించాలని ఒత్తిడి చేశాడు. అక్కడ మంచి చికిత్స చేస్తారని, బిల్లు కూడా తక్కువగానే వస్తుందని చెప్పి మభ్యపెట్టాడు. అయితే అక్కడ చికిత్స ప్రారంభమైన తరువాత బిల్లులు లక్షల్లో వసూలు చేస్తున్నారు. ట్రీట్మెంట్ ఖర్చులను భరించలేక కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం హాస్సేన్ ఐసీయూలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. డబ్బు కోసం మమ్మల్ని మోసం చేశాడు. నమ్మబలికించి ఈ పరిస్థితిలోకి నెట్టేశాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ఆర్ఎంపీకి ఒక మెడికల్ షాప్ కూడా ఉందని, ఔషధ విక్రయం పేరుతో ఒకవైపు, ఆర్ఎంపీ ముసుగులో మరోవైపు వ్యాపారం చేస్తూ రెండు వైపులా లాభాలు గడిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలను లెక్క చేయకుండా వ్యాపారం చేస్తున్నాడని మండిపడుతున్నారు. గతంలో కూడా ఇతని నిర్వాకం వల్ల ఇలాంటి ఘటనలు జరిగాయని, పలుమార్లు మందలించినా మార్పు రాలేదని ఇతని గురించి తెలిసినవారు చెబుతున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసహనాన్ని రేకెత్తిస్తోంది. ప్రజల ప్రాణాలతో ఆటలాడే ఇలాంటి ఆర్ఎంపీలపై కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి. లేకపోతే రేపు ఎవరి ప్రాణం బలవుతుందో చెప్పలేం అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఏఎంసీ చైర్మన్ ఇంటికి ఎమ్మెల్యే కోరం

## రాంబాబు కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే దంపతుల ఆశీర్వచనం



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్) – ఇల్లందు మండల పర్యటనలో భాగంగా మాణిక్యారం గ్రామంకు శుక్రవారం అభివృద్ధి పనుల శంకుస్థాపనల నిమిత్తం వెళ్ళిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య-లక్ష్మీ దంపతులు మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు, రోజాల కుమార్తె లోహిత పుష్పలంకరణ వేడుకకు అసెంబ్లీ సమావేశాల వలన హాజరుకాకపోవడంతో నేడు వారిఇంటికి స్వయంగా వెళ్ళి కుటుంబసభ్యులకు పట్టవస్త్రాలు పెట్టి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వదించారు.

# మహమ్మద్ ప్రవక్త సకల మానవాళికి కారుణ్యం

## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా






కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్‌న్యూస్)– కొత్తగూడెం అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ, ఐలే సున్నత్ వల్ జమాత్, రైల్వే మస్జిద్ కమిటీ కలిసి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా కొత్తగూడెం జిల్లా ఏరియా ఆసుపత్రిలో రామవరం మాతా శిశు ఆసుపత్రిలో పేషెంట్లకు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చేతుల మీదుగా ప్రారంభించి అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌జె చైర్మన్ ఎంఏ రజాక్, ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు ఎండీ అమీర్ ఖాద్రి, ఎస్‌కే ఖాజా బాబా, కరీం ఖాద్రి, హుస్సేన్, యూసుఫ్, ఖమర్, బాబు జాని ఖాన్, జమాల్, అక్బర్, నయీమ్, యాసీన్, అన్వర్ ఖాద్రి, యాకూబ్ ఖాద్రి, షఫీ ఖాద్రి , మహబూబ్ ఖాద్రి, శమీయుద్దీన్, యూసుఫ్, మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త మార్గం అనుసరణీయం

## మైనారిటీ యూత్ అధ్యక్షుడు మాజిద్ ఖురేషీ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మహ్మద్ ప్రవక్త మార్గం యావత్ ప్రపంచానికి అనుసరణీయమని మైనారిటీ యూత్ అధ్య క్షులు ఎండీ మాజిద్ ఖురేషీ అన్నారు. మహమ్మద్ ప్రవక్త 1500 వ జన్మ దినాన్ని పురస్కరించుకొని మీలాదున్నబీ పర్వదిన సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పాలు, పండ్లు అందజేసారు. అనంతరం మాజిద్ ఖురేషి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జీవితం మానవ హక్కులు సమానత్వపు న్యాయ విప్లవం, నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గమని, ఆయన చూపిన మానవతా విలువలు బోధనలలోనే ఉన్నదని, వాటిని అనుసరిస్తే మానవత్వం, శాంతి, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించుకోగలుగుతామన్నారు. మహమ్మద్ ప్రవక్త చేసిన బోధనలు మానవాళి మొత్తానికి వర్తిస్తాయనీ, ఆయన సందేశం జాతి, మతం, వర్గం సరి హద్దులను దాటి విశ్వవ్యాప్త మానవ విలువలగా నిలిచిందని , అందుకే ఆయనను ముస్లింలు మాత్రమే కాకుండా ప్రపంచంలోని అసంఖ్యాక మంది మానవతా వాదులు కూడా గౌరవిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. దొర, మైనారిటీ నాయకులు గౌస్ పాషా, అబ్జల్, వలీ, షరీఫ్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో గణేశుని అన్నదానాల జోరు

## నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలిల - డి.ఎస్.పి



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – గణేశుని నిమజ్జన కార్యక్రమం సమీపిస్తుండడంతో ఇల్లందు పట్టణంలోని వివిధ గణేష్ మండపాలలో అన్నదానాల జోరు పెరిగింది. స్థానిక 8వ వార్డు, జగదాంబ సెంటర్ , కలాసి బస్తి, కరెంట్ ఆఫీస్, ఆర్ అండ్ ఆర్ కాలనీ, స్టేషన్ బస్తి, నెంబర్ టు బస్తీ తదితర ప్రాంతాల్లో నిర్వాహకులు శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. జగదంబ సెంటర్ లో నిర్వహించిన అన్నదానాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి ప్రారంభించారు. అదేవిధంగా కలాసీ బస్తీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. మధ్యాహ్న సమయంలో ఎండ వేడి 40 డిగ్రీలు ఉన్నప్పటికీ భక్తులు ఏమాత్రం సంకోచించకుండా అన్నప్రసాదాలను ఆయా మండపాలలో స్వీకరించారు. జగదంబ సెంటర్ లోని షాలిమార్ ఫోటో స్టూడియో వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం మూలంగా కొంతవరకు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. నిమజ్జన కార్యక్రమాన్ని ఒకటవ వార్డు సత్యనారాయణపురం గ్రామంలోని నీటి కుంటలో నిర్వహించవలసిందిగా ఇల్లందు డిఎస్పి చంద్రభాను తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. వినాయక విగ్రహాలు పట్టణంలో ఎటు నుండి బయలుదేరి ఎటు వెళ్లాలో స్పష్టంగా పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి డీజే సౌండ్స్ ఉపయోగించవద్దని, మత్తు పానీయాలు స్వీకరించకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని డి.ఎస్.పి సూచించారు.

# కోయగూడెం ఓపెన్ కాస్ట్‌తో ఎండిపోతున్న వరి పంట

## నీళ్ల కోసం ఎదురుచూపులు

## సుమారు 270 ఎకరాల పైనే పొలాలు

## ఓసి ప్రభావిత గ్రామాల ప్రజల ఆవేదన



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలం కోయగూడెం ఓపెన్ కాస్ట్ తో, గండి చెరువు నుండి పొలాలకు వచ్చే నీరు ఉపరితల గనిలోకి వెళ్లడం వలన వరిపంటకు నీరు సకాలంలోఅందకఎండిపోతుందని, చుట్టుపక్కల గ్రామాల గిరిజన రైతులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లచ్చగూడెం గ్రామానికి చెందిన యువ రైతులు పలువురు మాట్లాడారు. తాతలకాలం నుండి లచ్చగూడెం గ్రామ సమీపంలో ఉన్న గండి చెరువు ద్వారా సుమారు 270 ఎకరాలకు, నీరు అందడంతో వరి పంట పుష్కలంగా పండేదన్నారు. లచ్చగూడెం, కృష్ణారం తదితర గ్రామాలకు చెందిన, గిరిజన కుటుంబాలకు సంబంధించి, రైతులు సుమారు 1000 ఎకరాలకు పైగా వరి పంట సాగు చేసేవారు. 2001లో జాతీయ సంపద పేరుతో సింగరేణి, కోయగూడెం ఉపరితలగని నుండి బొగ్గు వెలికితీత పనులు చేపట్టిందన్నారు. దాని పక్కనే ఉన్న గండి చెరువు నీరు, పంట పొలాలకు సాగు కాకుండా, ఉపరితల గని వల్ల, గని లోకే చెరువులోని, నీరుపోతుందన్నారు. ఉపరితల గని వల్ల పంటకు నీరు అందక , ఓసి ప్రభావిత గ్రామాలలో ని రైతులు ,తమ వరి పంట పొలాలకు నీళ్ల లేక నీటి కోసం ఎదురు స్తున్నారు. పంటకు నీరు కావాలంటే గండి చెరువు నుండి,నీరు అందాల్సిందే, కాని ఓసి వలన నీరు అందగా, పంట పొలాలు ఎండి పోతున్నాయని ,సింగరేణి యాజమాన్యం కాని, ప్రజా ప్రతినిధులు గాని మా గ్రామాన్ని సందర్శించి ,వరి పొలాలకు నీరు అందే విధంగా, గండి చెరువును పరిశీలించాలని, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. లచ్చగూడెం గ్రామం, గిరిజన కుటుంబానికి చెందిన 16 మేకలు గత సంవత్సరం నవంబర్ 6 తేదీ ఉపరితల గని నీరు తాగి చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే. దానిపై ఫోరెన్సి రిపోర్ట్ కాని, పోస్టుమార్టం రిపోర్ట్ కాని మేకల యజమానికి ఇంతవరకు చూపలేదన్నారు. గిరిజన కుటుంబాలు అంటే సింగరేణి యాజమాన్యానికి, ఎందుకింత చులకనా అని అంటున్నారు. గిరిజన గ్రామాలలోని రైతుల భూములు మాత్రం అధికారులకు కావాలి, రైతుల అవసరాలను తీర్చే, వరి పొలానికి నీళ్ల అందించేందుకు మాత్రం ఎవరు ముందుకు రావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ,ప్రభుత్వ ప్రజాప్రతినిధులు నీళ్ల అందే విధంగా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.



# వర్తక సంఘం గణేష్ మండపంలో ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలో వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్మించినటువంటి శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి పందిరి వద్ద జె సంతోషిమాత నాట్య నిలయం నుండి స్టేట్ అవార్డ్ పొందిన చిన్నారులు చే అత్యంత వైభవపేతంగా నైపుణ్యముతో చిన్నారులు భరతనాట్యం ప్రదర్శించారు. పార్వతీపరమేశ్వరులు కైలాసం నుండి దిగివచ్చి నృత్యం చేశారా అన్న విధంగా చిన్నారులు నృత్యప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఇంత అద్భుతమైన భరతనాట్య ప్రదర్శన నేర్పిన వరలక్ష్మి మేడంకు సరస్వతి మాత వెండివిగ్రహమును ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఆడెపు నాగరాజు భువన, చేతుల మీదుగా శాలువ కప్పి సన్మానం చేశారు. అలానే ఈ కార్యక్రమంలో జె సంతోషిమాత నాట్య నిలయం అధినేత వరలక్ష్మీ మేడం వృద్ధ కళాకారుల సహకారం కోసం జెవిఎస్ ఎన్ అనే చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ బ్రోచర్ని వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ చే ఆవిష్కరణ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, రేపాక పద్మజ, ఉప్పు శెట్టి రాకేష్, గుబ్బ దుర్గ, పాల్గొన్నారు.

# కేసుపాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల విలువగల టీ షర్ట్స్ పంపిణీ

బూర్గంపాడు,సూర్య(మేజర్‌న్యూస్ ) – మండల కేంద్రమైన బూర్గంపాడులోని అంబేద్కర్ కాలనీలో గల ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేసుపాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10వేలు విలువ గలిగిన టీ షర్ట్స్ లను పంపిణీ చేశారు.

శుక్రవారం బూర్గంపాడు లోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ టిషర్ట్స్ లను కేసు పాక ఫౌండేషన్ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ, కేసుపాక నరసింహారావు ఉత్సవాల కమిటీ సభ్యులకు కాలనీవాసులకు ఈ టీ షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ మందా నాగరాజు, కేసుపాక ఫౌండేషన్ సభ్యులు కేసుపాక మహేష్, కేసుపాక పుల్లయ్య, కే సుపాక భాస్కర్, కేసుపాక రాజేష్, కేసుపాక ప్రసాద్,కేసుపాక రఘురామ్, అలవాల దుర్గా ప్రసాద్, నందిపాటి వెంకటేశ్వర్లు, రేవంత్ సాయి, కేసుపాక సాయి సాగర్, నాగేంద్ర సాయి, కేసు పాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిఎస్టి ధరల తగ్గింపుపై బీజేపీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం



**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)-** నిత్యావసర వస్తువులు, మెడిసిన్స్, ఎలక్ట్రానిక్స్, ఇన్సూరెన్స్ తదితర విభాగాల్లో జిఎస్‌టి ధరలు తగ్గించడంతో ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ భద్రాచలం బస్ స్టాండ్ సెంటర్‌లో బీజేపీ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా రావుమాట్లాడుతూ ప్రధాని మోడి నాయకత్వంలో దేశం ముందుకు సాగుతున్న జిఎస్‌టి సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం చేకూరుస్తున్నాయని, ఔషధాలు, లైఫ్ హెల్త్ ఇన్సూరెన్స్, టీవీలు వంటి వినియోగ వస్తువులపై పన్ను తగ్గించడం ద్వారా సామాన్యులకు ఉపశమనం లభిస్తోంది. ఈ సంస్కరణలు విజయదశమి కానుక లాంటివి. రైతు సంక్షేమమే దేశ సంక్షేమం అన్న సిద్ధాంతంతో బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఒక యూరియా 45 కేజీ బస్తా అసలు ధర రూ. 2500 ఉన్నా రైతు కేవలం రూ. 267 మాత్రమే చెల్లిస్తున్నాడు. అదే విధంగా డిఏపి 50 కేజీ బస్తా అసలు ధర రూ. 3770 ఉన్నా రైతు కేవలం రూ. 1311 మాత్రమే చెల్లిస్తున్నాడు. మిగతా మొత్తాన్ని కేంద్రం సబ్సిడీ రూపంలో భరిస్తోంది. అంటే ప్రతి ఎకరానికి రెండు పంటలకే రైతు కుటుంబం దాదాపు రూ. 18,600 కంటే ఎక్కువ లాభం పొందుతోంది. అదనంగా, సంవత్సరానికి రూ. 6000 కిసాన్ సమ్మాన్ నిధి అందుతుంది. ఇంతటి సబ్సిడీ ఇస్తున్నా రాష్ట్రంలో యూరియా సరఫరా లోపాలు, బ్లాక్ మార్కెటింగ్ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. రైతు సంక్షేమంలో నిర్లక్ష్యం చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, శేర్ శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పి.సి. కేశవ్, ఓబీసీ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు గంగులకుర్తి రామచారి, గార్లపాటి శ్రీను, దురుసోజు పాండురంగాచారి, కార్యకర్తలు కోదుమూరి సాయి, జొన్నదుల రాజేశ్వరావు, ఐటీసీ డిస్ట్రిబ్యూటర్ భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో శివశక్తి దండు సారయ్య ఆధ్వర్యంలో మహా అన్నదానం

### అన్నదానం మహద్భాగ్యం
### శివశక్తి దండు సారయ్య





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు నందుగల శివశక్తి దండు సారయ్య ఆధ్వర్యంలో వారి స్వగృహం వద్ద శుక్రవారం మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని దండు సారయ్య తనఇంట్లోనే బుజ్జి గణపయ్యను ఏర్పాటు చేసుకుని నేడు అన్నదానం నిర్వహించడం విశేషం. ఈ మేరకు ప్రత్యేకపూజా కార్యక్రమాల అనంతరం శివశక్తి దండు సారయ్య చేతులమీదుగా మహాఅన్నదానాన్ని ప్రారంభించి భక్తులు, ప్రజలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా పేదల ప్రియనేతగా గుర్తింపు పొందిన శివశక్తి దండు సారయ్య మాట్లాడుతూ తన ఇంట్లో కొలుచుకుంటున్న బుజ్జి వినాయకుని కోసం నేడు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం మహద్భాగ్యమని శివశక్తి దండు సారయ్య పేర్కొన్నారు. 13వ వార్డుతో పాటు ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఆ విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు శివశక్తి దండు సారయ్య తెలియజేశారు. ఈ మహాఅన్నదాన కార్యక్రమంలో బొల్లి రాజు, ఏక్తా హౌస్ సిహెచ్ రమేష్, మున్నాఫ్, వార్డుప్రజలు నరేష్, అనూష, లక్ష్మి, కుమారస్వామి, హనీ, రాజు, మేకల నగేష్, రజిత, శ్రీను, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలంలో అభివృద్ధి పనులకు
# శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కనకయ్య

- రూ.1.20 కోట్ల వ్యయంతో గ్రామాలలో సిసిరోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు
- మండలాల్లో పల్లెలను సమస్యలు రహిత ప్రాంతాలుగా చేస్తా
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలంలో ఒకకోటి ఇరవైలక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో తొలుతగా మండల పర్యటనలో భాగంగా బొజ్జాయిగూడెం, లచ్చగూడెం, సీఎస్పీ బస్తీ, మిట్టపల్లి గ్రామాలలో రూ 80లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తయిన గ్రామపంచాయితి భవనాలను ఎమ్మెల్యే కోరం ప్రారంభోత్సవం చేసారు. అనంతరం రూ 1.20 కోట్ల వ్యయంతో బొజ్జాయిగూడెం, సుదిమళ్ళ, పుబెల్లి, పొలారం, కొమరారం, మాణిక్యారం, ముత్తారపుకట్ట గ్రామాలలో నిర్మించతలపెట్టిన నూతన సిసిరోడ్లుకు ఎమ్మెల్యే కనకయ్య శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా రేవంత్ సర్కార్ పనిచేస్తోందని, అన్నివర్గాలకు సముచిత న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఇల్లందు మండలంలో పూర్తయిన పనులతో పాటు నూతనంగా పల్లెల్లో సీసీరోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయడం సంతోషంగా ఉందని, సమస్యలు రహిత పల్లెలను చూడాలన్నదే తన కోరికని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మండల పార్టీ అధ్యక్షులు పులిసైదులు, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, మాజీ ఎంపిపిలు చీమల నాగరత్నంజాని, మోకాళ్ళ వెంకటమ్మ, నాయకులు మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీను, ఈసం లక్ష్మణ్, చెన్నూరి శ్రీను, ధారవత్ చంద్రశేఖర్, సొసైటి వైస్ చైర్మెన్ పుసల నాగేశ్వరావు, కిన్నెర నర్సయ్య, అరెం కిరణ్, చీమల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి క్రిష్ణప్రసాద్, జోగా శ్రీకాంత్, మూతి క్రిష్ణ, కల్తీ పద్మ, బానోత్ శారద, బండి ఆనంద్, దండుగుల శీవ, కాకటి భార్గవ్, కొడెం క్రిష్ణప్రసాద్, చీమల బక్కయ్య, రావుల అయిలయ్య, నెల్లూరి వెంకటేశ్వర్లు, గుగులోత్ నాగార్జున్, సూర్నపాక వెంకటేష్, బొర్రా రమేష్, ధారవత్ తులిశ్యా, వెంకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వేపల్లి జీవితం నేటి తరానికి ఆదర్శం





**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పిసిసి సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. సర్వేపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపక వృత్తి నుండి మొదలైన ఆయన ప్రస్థానం భారత దేశ ఉప రాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎదిగే వరకు సాగిందని, భారత దేశ రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారనీ, అలాంటి విద్యా కోవిధుని జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. విషయ పరిజ్ఞానం సమయస్ఫూర్తి, వాక్చాతుర్యం అత్యుత్తమ బోధన పరిణితి గల సర్వేపల్లి జీవితం నేటి తరానికి దిక్సూచి కావాలని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎందరో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ ఉద్యోగాలు సంపాదించడానికి కృషి చేసిన గ్రంథపాలకురాలు జి మనీ మృదులను సన్మానించడం జరిగినది.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది -ఎమ్మెల్యే పాయం

### వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో
### ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం




**మణుగూరు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)-** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నిష్ణాతులైన, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను మణుగూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. జడ్పీ కో-ఎడ్యుకేషన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూసమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, నవ సమాజ రూపశిల్పులు ఉపాధ్యాయులేనన్నారు. సర్వేపల్లి రాదాకృష్ణన్ ఉపాధ్యాయులందరూ ఆదర్శంగా తీసుకుని తమ వృత్తిలో మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేయాలన్నారు. అనంతరం విద్యావిభాగం ఆధ్వర్యంలో, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా పలువురు ఉత్తమ అవార్డులు పొందిన, సీనియర్ ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్ఛం, మెమొంటోలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేశ్, బాబు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఎడ్యుకేషన్ హెచ్ఎం నాగశ్రీ, ఉపాధ్యాయులు క శ్రీనివాసరావు, వాసవీక్లబ్ అధ్య ప్రతినిధులు బండారు నర్సింహారా గుప్తా, వనమా లక్ష్మ గుప్తా, చిత్తలూరి ర బొడతదితరులు ఉన్నారు.

## త్రివేణి జూనియర్ కళాశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు




**భద్రాచలం ఆర్ సి, సూర్యా (మేజర్ న్యూస్) -** సెప్టెంబర్ 5న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని, చర్ల రోడ్‌లో గల త్రివేణి జూనియర్ కళాశాలలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోడూరి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఎదుగుదలకు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని, మా కళాశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంలో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించారు. కళాశాల డైరెక్టర్ కోడూరి ప్రశాంతి, చైర్మన్ కోడూరి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ , బోధనా సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



**గుండాల,సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని జిసిసి కూడలిలోని బతుకమ్మ ఘాట్ వద్ద తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాధున్ని గణేష్ మండలి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గుండాల ఊర చెరువులో నిమజ్జనం చేశారు. గణనాధుని చేతిలోని లడ్డు ను మండల కేంద్రానికి చెందిన నూకరాజు రూ 15,116 లకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం ఉపాధ్యాయురాలు చెరుకుపల్లి స్వరూపని పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న ఘనంగా సన్మానించారు



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బేబీ మూన్ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు చెరుకుపల్లి స్వరూప ని పాఠశాల కరస్పాండెంట్ కేశ వీరన్న , డైరెక్టర్ కేసా భాస్కరరావు, ప్రధానోపాధ్యాయులు, పాధ్యాయులు పుష్ప గుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఉపాధ్యా యురాలు వేలాదిమంది విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులలో క్రమశిక్షణ, బాధ్యతయుత తత్వాన్ని నేర్పించి తన బోధన వృత్తికే గౌరవం తెచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థుల ఉపాధ్యాయులను అభినందించారు.

## ఈ రోజు 16 వ డివిజన్ దంసలాపురం పరిధిలో





ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

అగ్రహారం బండారు లక్ష్మయ్య ఇంటి ప్రక్కన బాల వినాయక విగ్రహం దగ్గర మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన డివిజన్ కాంగ్రేస్ నాయకులు బొమ్మిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది...ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు జిల్లా కాంగ్రేస్ నాయకులు మందడపు బ్రహ్మారెడ్డి ,నర్ల శ్రీనివాసరావు,నల్లగట్ల శ్రీనివాసరావు,చెరుకూరి కోటేశ్వరరావు ,కేఎల్ఎన్ గౌడ్,నందగిరి శ్రీనన్న,బొమ్మిశెట్టి నాగేశ్వరావు,నర్ల నాగేశ్వరావు,వీర గౌడ్,అందెం సతీష్, కమిటీ సభ్యులు...బొమ్మిశెట్టి కృష్ణమోహన్,నూకల గణపతి,సత్యాల భరత్నాయుడు,వట్టివేళ్ల రెడ్డి, సత్యాల శివ, బొమ్మిశెట్టి మురళి,పొన్నం భరత్, ఇస్మాయిల్, తోట శివ మద్యానపు కోటి,మరియు యూత్ కమిటీ. 23 వ డివిజన్ కాంగ్రేస్ నాయకులు జీవీవీఎల్ నరసింహారావు , తిరుమలశెట్టి జయప్రకాశ్ మరియు డివిజన్ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు...

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులు మాత్రమే

### -లక్ష్య టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం ఉపాధ్యా యుల దినోత్సవాన్ని లక్ష్య టాలెంట్ స్కూల్ వి ఎం బంజర్ లో ఘనంగా నిర్వహించారు. లక్ష్య టాలెంట్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులను సత్కరించి ప్రశంస పత్రాల ను అందించారు. అధ్యాపక వృత్తి అన్నిటికంటే ఉత్తమమైనదని బాల బాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిది గురువుల దేనని వారి సేవలు భవిష్యత్తుకు మూలదారమని లక్ష టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు, నమస్కారం, క్రమశిక్షణ,గౌరవ మర్యాదలు, దేశభక్తి ని నేర్పించి అంతిమ లక్ష్యాలను చేరుకోవడంలో గురువులు నిస్వార్థంగా ప్రధాన పాత్ర పోషిస్తారని గురువులను గౌరవించుకోవాల్సిన బాధ్యత విద్యార్థికి ఉండాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిరిసిద్ధి వినాయక మండపంలో శ్రీ వాసవి మాత పుస్తక పఠన కార్యక్రమం







ఖమ్మం ,సూర్య టౌన్ న్యూస్

మామిల్లగూడెం రోడ్ నెంబర్ 5 రామప్ప ఇంటిదగ్గర ఏర్పాటు చేసిన శ్రీ సిరి సిద్ధి వినాయకుని మండపంలో పదవరోజు అయిన శుక్రవారం రోజున సాంస్కృత కార్యక్రమంలో భాగంగా వాసవి మాత పుస్తక పఠనము మహిళలచే వాసవి మాత భక్తబృందం పాటింప చేసినారు ఈ కార్యక్రమంకు అత్యధిక మహిళలు పాల్గొని విజయవంతం చేశారు ఇదే క్రమంలో గ్రానైట్ మార్కర్ లచ్చిరెడ్డి వెంకట సత్య అప్పారావు సుజాత దంపతులచే ఎస్బిఐటి అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పడాల రామకృష్ణ ,జ్యోతి ఏయస్ఓ చింతకాని ,నాగ నిష్ఠ, నాగ వేదస్ విగ్రహ దాత కొమ్మిని సాయిరాం, లక్ష్మి స్రవంతి దంపతులకు మరియు కమిటీ అధ్యక్షులుఉప్పు రామప్ప కు శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సర్వేపల్లి ని ఆదర్శంగా తీసుకోవాలి

### -దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

### -డాక్టర్ కాపమురలీకృష్ణ






వైరా సూర్య ఆర్ సిః-

భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా సామాన్య ఆచార్యునిగా బాధ్యతలు నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ జీవి తాన్ని ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా తీసుకోవాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పిలుపు నిచ్చారు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భ ంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో క్లబ్బు అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని మతాల గ్రంథాలను పరిశీలన దృష్టిలో చదివిన గొప్ప వ్యక్తి రాధాకృష్ణ అని కొనియాడారు సమాజంలో ఉపాధ్యాయుడికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు గురువులను సన్మానించినప్పుడే తల్లిదండ్రులను సరస్వతి దేవిని గౌరవించినట్లు ఉంటుందని ఆయన అన్నారు దేశాన్ని దశ నిర్దేశించే మేధావు లను తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని అలపరుచుకోవాలని ఆయన కోరారు తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేందర్ రావ్ చారుగండ్ల కరుణాకర్ అమరం పోలూరి సనత్ కుమార్ కొదుమూరి వెంకటేశ్వర్లు గుండా ఇంద్రాణి రాయల శ్రీదేవి బండారు సరిత మిట్టపల్లి కళావతి మిట్టపల్లి సునీత ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉం డ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్ సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ చింతలపూడి వెంకటేశ్వరరావు మరికంటి రాంగోపాల్ ఏపూరి రాజారావు మిట్టపల్లి నాగేశ్వరావు (గోల్డ్ )తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన కుంకుమ పూజలు: శెట్టి-బండారుపల్లి



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

రాపర్తి నగర్ 2 గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 20 సంవత్స రముల నుండి గణనాథునికి విశేష పూజలు జరుగుతున్నాయి.. దానిలో భాగంగా నేడు 3 నుండి 400 మంది మహిళా భక్తుల చేత కుంకుమ పూజలు జరిగాయి. ఈ కుంకుమ పూజలకు ఆర్థికంగా సహకరించిన కుంచెపు రాంబాబు విద్య దంపతులకు ఉత్సవ కమిటీ ధన్యవాదాలు తెలియ ంచేసింది.. ఈ కుంకుమ పూజలను నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ ఘనంగా ప్రారంభించారు.. వచ్చిన మహిళా భక్తులకు పూజ సామాగ్రి మరియు గిఫ్టులు కుంచెపు రాంబాబు దంపతుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శెట్టి రంగారావు, బండారుపల్లి గంగాధర్ రావు, చిలకా కోటయ్య, ఆకుతోట ఉపేందర్, నాంపల్లి శంకరయ్య, కొక్కుల మాధవరావు, ఏటుకూరి కోటేశ్వరరావు, తాళ్ళూరి సోమయ్య, నూతక్కి నాగార్జున, మద్ది వెంకటరెడ్డి, పెడేటి రమేష్, బానోతు భావ్ సింగ్, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకట నారాయణ, నాగరాజు, మల్లేపల్లి సింహరెడ్డి,కోట రంగయ్య,మందడపు శ్రీనివాసరావు,సబిత, అనురాధ, సులోచన,సత్యావతి,ప్రభావతి, వాణి, విజయలక్ష్మి మరియు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
శనివారం 06 సెప్టెంబర్ 2025

# గణేశ్ నిమజ్జనానికి వేడుకలకు సర్వం సిద్ధం

**– ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి.**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



గణేశ్ నిమజ్జనానికి అధికారులు సర్వం సిద్ధం చేశారు. తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలందుకున్న గణనాథులను శుక్రవారం సాగనంపడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తటాకాలకు వెళ్లే రహదారుల పొడవునా విద్యుత్ లైట్లు అమర్చారు. బారికేడ్లతో పాటు 15 క్రేన్లు, తెప్పలు ఏర్పాటు చేశారు.గణేష్ నిమజ్జన వేడుకలకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని నాయు డుపేట వద్ద మున్నేరు సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన వేడుకల ఘాట్‌ను, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఆర్ అండ్ బి డీఈ చంద్రశేఖర్, రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ ముష్కరాజ్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శనివారం ఉదయం నుంచి గణనాథులు నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే మున్నేరు ఘాట్‌కు ఇన్, ఔట్ రోడ్లను క్లియర్ చేసినట్లు తెలిపారు. నిమజ్జన వేడుకలు మొత్తం సీసీ కెమెరాల నిఘా మధ్యలో కొనసాగనున్నట్లు చెప్పా రుగజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. పారిశుధ్య సేవలందించేందుకు ప్రత్యేకంగా కార్మికులను నియమిం చారు. నిమజ్జన ప్రాంతాల్లో సీసీ, డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ అంతరా యం కలుగకుండా ఆంక్షలు విధించామన్నారు మున్సిపాలిటీకి సంబంధించి మొత్తం 60 మంది



సిబ్బంది, 15 మంది అధికారులు సేవలు అందించడం జరుగుతుంద న్నారు. మున్సిపాలిటీ పుర ప్రముఖులు, ప్రజలు నిమజ్జన వేడుకలను వీక్షించేందుకు ప్రత్యేక శామ్యానాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 32 మంది గజ ఈతగాళ్లు, 14 మంది ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పటికే ఘాట్ వద్ద మూడు క్రేన్లు, ఒక జేసీబీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాత్రి వేళలో నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు భారీ లైటింగ్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ పుష్కరాజ్ మాట్లాడుతూ.. ఊరేగింపు ఎలాంటి అపస్మృతలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు సహకరించి శోభయాత్ర విజయవంతమయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులు శ్రీధర్ రెడ్డి, మణి కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దిక్కు మొక్కు లేని సింగరేణి అంబేద్కర్ నగర్ వాటర్ ప్లాంట్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీలో గాలి,నీరు కలుషితం అయ్యాయని కాలుష్యం బారి నుండి తమను రక్షించాలని కాలనీవాసులు పలుమార్లు నిరసన తెలిపారు. స్పందించిన సింగరేణి యాజమాన్యం తాత్కాలిక ఉపశమనముగా కాలనీ ప్రజలకు త్రాగునీరు సౌకర్యం అందించడానికి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించింది. నిర్మాణం పూర్తి చేసుకొని సుమారు సంవత్సరం గడుస్తున్నప్పటికీ కాలనీ ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి రావడం లేదు.నిత్యవసరమైన త్రాగునీరు ఇతర వాటర్ ప్లాంట్లలో రోజుకు 20 లీటర్లు 20 రూపాయలతో కొనుగోలు చేయవలసి వస్తుందని ప్రకృతిలో ఉచితంగా లభించే త్రాగునీరు సింగరేణి కాలుష్యం కారణంగా నెలకు 600–1000 రూపాయలు ఖర్చు చేసి కొనాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల కమిషన్లకు కక్కుర్తిపడి పనులు ప్రారంభించడం కమిషన్ అందగానే పనులు పక్కన పెట్టడం సింగరేణి యాజమాన్యం పనితీరు అయిందని ఈ వాటర్ ప్లాంట్ దిక్కుమొక్కు లేకుండా ఉంటుందని స్థానికులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. సింగరేణి శైలోబంకర్ కాలుష్యం భరించలేక తమ కాలనీకి పునరావాసం కోరుకుంటున్నామని తమ సమస్య తీరేవరకు కాలనీ ప్రజలకు త్రాగునీరు అందించాలని సింగరేణి అధికారులను డిమాండ్ చేశారు.

# లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం

**–12 లక్షల రూపాయల కరెన్సీ తో విఘ్నేశ్వరుడికి పూజలు**

**వైరా సూర్య ఆర్ సిః–**





గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వైరా గాంధీచౌక్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి పాల్గొని ప్రారంభించారు పదో రోజు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో గాంధీచౌక్లో ఉన్న విగ్నేశ్వరునికి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో 12 లక్షల 12 వేల పన్నెండు వందల 16 రూపాయల కరెన్సీ తో పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మిట్టపల్లి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజలో పాల్గొని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని కులమతాలకతీతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సంవత్సరానికి ఒకసారి ప్రతి భాద్రపద శుద్ధ చవితి నాడు వచ్చే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పండుగను ఊరువాడ ఏకమై కులాల కతీతంగా జరుపుకొని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అన్ని కుటుంబాలపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు గత 12 సంవత్సరాలుగా గాంధీ చౌక్ లో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ రామారావు బద్రి రంగా రమేష్ తేజ శ్రీ రామనేని శ్రీనివాసరావు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం కొప్పురావూరి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా గణేష్ నిమజ్జన కార్యక్రమం సాగాలి

**– ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ కఠిన చర్యలు తప్పవు.**

**–కామేపల్లి ఎస్సై బి.సాయి కుమార్**

**కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్**



గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమంను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించాలని కామేపల్లి ఎస్సై బి.సాయికు మార్ గురువారం కోరారు. మండల వ్యా ప్తంగా ఈనెల 6న మద్యం విక్రయాలను నిలిపివేయాలని కోరారు. శనివారం ఉద యం 6 గంటల నుండి ఆదివారం ఉద యం 6 గంటల వరకు వైన్ షాపులు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతి యుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజప్తి చేశారు

# భక్తులకు అన్నప్రసాద వితరణ.

**– కార్యక్రమాని ప్రారంభించిన డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆశ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ , ఏసిపి అని శెట్టి రఘు సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల పల్లి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వందన సత్యనారాయణ అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించి ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమానికి ఎనిమిది వేల పై చిలుకు భక్తులు విచ్చేసి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారని కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ తెలిపారు. ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులకి ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేశారని భక్తులు ఉత్సవ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో కిరణా మర్చంట్స్ కల్యాణ మండపం అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ వాసవి క్లబ్ అధ్యక్షులు షరాబు శివనాథ ప్రభు నీలాద్రి ట్రస్ట్ బోర్డు మెంబర్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్ ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండు ఉమామహేశ్వరరావు రతికంటి సత్యబాబు పోలిశెట్టి శ్రీ శివకుమార్ దోసపాటి ప్రసాద్ గుండు శ్రీనివాసరావు, సత్యనారాయణ, కిషోర్, రామకృష్ణ, ప్రసాద్, సతీష్, వినయ్ కుమార్ తదితరులు సేవలందించారు.

# 15000 పలికిన లడ్డు పాట.....

**చింతకాని సూర్య మెజార్ న్యూస్:**





గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ పాత బొడ్రాయి సెంటర్ పందిళ్ళపల్లి వద్ద ఏర్పాటు చేసిన వినాయడు విగ్రహం వద్ద స్వామి వారి చేతిలో ఉన్న 12 కేజీల లడ్డును కమిటీ వారు ఏర్పాటు చేసిన వేలంపాటలో పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల జనార్ధన్ 15,000 రూపాయలకు దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అలవాల జనార్దన్ రాధా దంపతులకు కమిటీ సభ్యులు చేతుల మీదుగా లడ్డును అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు ఇనుకుల్ల నాగ సూరారెడ్డి మందటి వెంకటేశ్వర్లు లింగం రాంబాబు రేకం వెంకటేశ్వర్లు ఎడ్ల భద్రయ్య మండే బాబురావు అలవాల రామారావు బాల వెంకట్ రేకం ఉపేందర్ రేఖం నాగేశ్వరరావు గ్రామంలోని మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మనిషి జీవనశైలిని నిర్దేశించిన ఆదర్శప్రాయుడు మహమ్మద్ ప్రవక్త

**-ఈనెల 20న ఖమ్మంలో జరిగే ముస్లిం ధార్మిక సభను జయప్రదం చేయండి**

**-ముస్లిం ధార్మిక సభ గోడ పోస్టర్లను ఆవిష్కరించిన మౌలానా షేక్ ముజాహిద్**



**మధిర సూర్య మేజర్ న్యూస్**

మానవాళికి మార్గదర్శి మహమ్మద్ ప్రవక్త అని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ తెలిపారు. శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సెప్టెంబర్ 20న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే ముస్లిం ధార్మిక సభ గోడ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, నేటి ప్రపంచం ఎలాంటి విలువలను కోరుకుంటున్నదో ఆ విలువలను మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి అందించారని తెలిపారు. మనిషి పుట్టుక నుంచి మరణం వరకు జీవించవలసిన శైలిని నిర్దేశించిన ఆదర్శప్రాయుడు మహమ్మద్ ప్రవక్త అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రాంతీయ విభేదాలు, పురుష ఆధిపత్యం, మత ఆధిపత్యాన్ని ప్రవక్త తీవ్రంగా నిరసించారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో జీవిస్తే శాంతి, సామరస్యం, సోదరభావం విరాజిల్లుతాయన్నారు. ఈనెల 20న ఖమ్మంలో జరిగే ముస్లింల ధార్మిక సమ్మేళనంకు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్ నుంచి తెలుగు రాష్ట్రాల నుంచి ధార్మిక గురువులు హాజరై ఇస్లాం సందేశాలు మహమ్మద్ ప్రవక్త బోధనలు బోధించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి ముస్లింలు వేలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. మధిర నియోజకవర్గంలోని ముస్లిం ధార్మిక సభ గోడ పోస్టర్లను ఎర్రుపాలెం, బోనకల్లు, ముదిగొండ మండలాల్లో సంఘం నేతలు ఆవిష్కరణ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం నేతలు షేక్ హుస్సేన్ సాహెబ్, షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, షేక్ గాలిబ్, సయ్యద్ రషీద్, షేక్ బాషిత్ అలీ, మెహబూబ్ పాషా పాల్గొన్నారు.

# టీచర్ ఓ నడిచే గ్రంథాలయం : గుండాల కృష్ణ

## యస్ బీ ఐ టీ కళాశాలలో ఘనంగ గురుపూజోత్సవం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సమాజ నిర్మాణం లో టీచర్లదే ముఖ్య భూమిక అని యస్ బీ ఐ టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక యస్ బీ ఐ టీ కళాశాల లో తనను మర్యాదపూర్వకంగా కలిసిన పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్య కు ఉన్న పంచే గుణం ఈ ప్రపంచాన్ని నడిపిస్తోందని, పంచే గుణమే లేకుంటే ఈ ప్రపంచం శూన్యం అని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీచర్ ఒక జ్ఞాన సంపద అని, నడిచే గ్రంథాలయం అని తెలిపారు. తల్లి తండ్రి దైవం తో సమాన స్థాయిలో గురువులని నిలిపి గురుపూజోత్సవం జరుపుకోవడం మన భారత దేశ సాంప్రదాయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి తెలిపారు. టీచర్ ఏ విద్యార్థులకు రోల్ మోడల్ అని, టీచర్ నడవడిక విద్యార్థులపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ రాతి యుగం నుండి ఆధునిక యుగం వరకు మారడం లో అధ్యాపక వృత్తి ద్వారానే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎన్నో ఉద్యోగాల లో మార్పులు చేయగలిగింది కానీ అధ్యాపక వృత్తిని మార్చ లేదని అభిప్రాయపడ్డారు. కరోనా సమయంలో ప్రపంచం స్థంభించిన ప్పటికీ, ఎందరో అధ్యాపకులు ఆన్లైన్ ద్వారా తమ బాధ్యతలు నెరవేర్చి విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు కృష్ణ ను ఆత్మీయంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, డా.ఏ. వి. వి. శివ ప్రసాద్, డా.రవీంద్ర బాబు, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినులకు కొండబోలు సురేష్ ఆర్థిక సహకారం:




**సూర్య మేజర్ న్యూస్ వైరా:-**

విద్యార్థినులు బాగా చదువుకొని ఆర్థికంగా ఎదిగి మంచి ఉన్నత స్థితిలో ఉండాలని నలుగురికి ఉపయోగపడేలా సహాయ సహకారాలు అందించాలని ప్రవాస భారతీయులు కొండబోలు సురేష్ తమ సందేశాన్ని పంపటంతో పాటుగా ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్న మునగాల కు చెందిన ఎంటెక్ చదువుచున్న పాపగంటి నవ్య , ట్రిపుల్ ఐటీ లో బీటెక్ చదువుచున్న ముదిగొండ మండలం లక్ష్మీపురం కు చెందిన పెద్ద పొంగు నాగ అఖిల అనే ఇద్దరు పేద విద్యార్థినులకు వైరా మం సోమవరం కు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండ బోలు సురేష్ ఒక్కొక్కరికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని సోమవరం గ్రామానికి చెందిన బెజవాడ వీరభద్రరావు, ఉపాధ్యాయులు జివి సూర్యప్రకాష్ రావుగారి ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని విద్యార్థుల తల్లి దండ్రులకు ఈరోజు వైరా లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకొండ సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు నాగబత్తిని భాస్కరరావు, ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్ర రావు, ,పాలకుర్తి జాన్, తోట కూర రఘు, అంబేద్కర్ జూనియర్ కళాశాల దమ్మపేట అధ్యాపకులు నరసింహారావు చేతుల మీదుగా అందజేసినారు

# డ్రైనేజీ నిర్మాణమేది?

**వైరా రూరల్(సూర్య న్యూస్):-**



**సెప్టెంబర్ 05**

మండల పరిధిలోని పొలదుగు గ్రామం లో వైరా మధిర ప్రధాన రహదారి నుండి నేరుగా పల్లె ప్రకృతి వనానికి వెళ్లే ప్రధాన రహదారి ఇది. ఈ రహదారికి మురుగు కాలువ నిర్మించాలని స్థానికు లు ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలంలో వర్షం వరద నీటితో ప్రధాన రహదారి మొత్తం జలమయంగా మారుతుంది. దీంతో స్థానికులు ఎంత ఇబ్బంది పడుతున్నారు. ఇళ్లల్లో వాడుకున్న నీరు కూడా ప్రధాన రహదారి పైకి చేరుతుందని స్థానికులు అంటున్నారు. ఈ రహదారికి ఇరువైపులా మురుగకాల్వలు నిర్మించి తమ వెతలు తీర్చాలని కోరుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# 46 డివిజన్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



ఈ ఏడాది శ్రీ గణేశ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొని, అన్నదాన కార్యక్రమాలు అదేవిధంగా విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించిన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాల ద్వారా ఐకమత్యం పెంపొందుతుందని ప్రజలందరూ ఒకే కుటుంబం వలె ఒకచోట చేరి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషిదాయకమని వారు తెలిపారు. ఎవరి శక్తి కొలది వారు హితోదికంగా ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి నాయకులు తొగరు భాస్కర్, ఏమ్మె రామకృష్ణ, సెల్వం జ్ఞానేశ్వర్, తుల్మా శ్రీనివాస్ బొల్లక శ్రీనివాస్, భైరోజు సంతోష్ పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల సందర్భంగా మహిళల కుంకుమ పూజ.



**సూర్య మేజర్ న్యూస్ వైరా : -**

వైరా మున్సిపాలిటీ లీలా సుందరయ్య నగర్ లో సాయి గజానన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళా భక్తులు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేకంగా పువ్వులు పండ్లు నైవేద్యాలు సమర్పించడం జరిగిందని తెలిపారు స్వామివారి అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జనం ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లేవు..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**




ఖమ్మం రూరల్ మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని, ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేలను పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఖమ్మం రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ముష్క రాజు హెచ్చరించారు. వినాయకుని నిమజ్జన ఊరేగింపు ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రేసులు చేసిన, డీజేలను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని మండల ప్రజలకు ఖమ్మం రూరల్ సీఐ ముష్కరాజ్ తెలియజేయడం జరిగింది.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎం వెంకటేశ్వరరావు కు సన్మానం

## -మాజీ ఎంఈఓ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఆరెం రామయ్య



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎంఈఓ, విశ్రాంత ఉపాధ్యాయులు మద్దిశెట్టి వెంకటేశ్వరరావు ను సింగరేణి రిటైర్డ్ అండర్ మేనేజర్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆరెం రామయ్య శాలువా కప్పి సన్మానించారు. వెంకటేశ్వరరావు దంపతులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందని, సమాజంలోని అన్ని రంగాలలో రాణిస్తున్న ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయుడు, గురువు ఉంటారని వారు బోదించిన విద్యా, మెలకువలు మనకు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. డాక్టర్ మదిశెట్టి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత మైన స్థానాల్లో ఉండేందుకు దోహదపడ్డారని తెలిపా రు. ఉపాధ్యాయుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి అంచలంచెలుగా ఎదుగుతూ జూలూరుపాడు మండల విద్యా శాఖ అధికారిగా పదోన్నతి పొందారని పేర్కొన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన సమయంలో ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారని, పదవి విరమణ పొందిన అనంతరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు యూనివర్సిటీలు,స్వచ్ఛంద సేవ సంస్థలు ఆయన ఉపాధ్యాయ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేసి సత్కరించాయని, పలు అవార్డు లు అందుకున్నారని పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు ఉపాధ్యాయ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు అందే విధంగా చూడాలని ఆరెం రామయ్య ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు మోదుగు ఆదాం, ప్రభాకర్,షేక్ సిద్ధిఖ్, తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు పాల్గొన్నారు.

# మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జిఎస్టి)ను తగ్గించడంతో జూలూరుపాడు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. శుక్రవారం మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య, పేద,మధ్య తరగతి కుటుంబాల ప్రజలు ఉపయోగిస్తున్న నిత్యావసర వస్తువుల ధరలపై జిఎస్టి భారం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. జిఎస్టి తగ్గింపుతో వ్యవసాయ పరికరాలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి అనుకుల ధరల్లో దొరుకుతాయని అన్నారు. దేశ ప్రజలపై అధిక జీఎస్టీ భారాన్ని తగ్గించిన ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని మండల అధ్యక్షుడు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి రామారావు, భార్గవ్, విష్ణు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న పాపకు ఆర్థిక సహాయం

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**
అశ్వాపురం మండలం బుడుగు బజారుకు చెందిన కేసోజు జ్ఞానవిక అనారోగ్యంతో బాధపడుతున్న విషయం మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ 10వేల ఆర్థిక సహాయాన్ని ఈ పాప తల్లిదండ్రులు కేసోజు కృష్ణమాచారి, రేవతి శుక్రవారం అందజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**
ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎం అరుణకు మారి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని శంభుని గూడెంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి నలుగురికి జ్వర నిర్ధారణ పరీక్షలు చేసి, 40 మందికి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఏ బిక్షం, ఆశా కార్యకర్తలు లక్ష్మీ సమ్మక్క పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు





**సూర్య ప్రతినిధి ఖమ్మం.**
గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో భాగంగా ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు, ప్రకాశ్ నగర్ మున్నేరు, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా వైపు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ఘాట్ లలో జరుగుతున్న ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు శుక్రవారం సందర్శించి, వినాయక విగ్రహా వాహనాల రాకపోకల మార్గలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.

# విద్యార్థికి తొలి గురువు ఉపాధ్యాయుడు





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
ఘనంగా శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురుపూజోత్సవ సంబరాలు. సెప్టెంబరు ఐదున గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక మమతా ఆసుపత్రి రోడ్డులోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురు పూజో త్సవ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థిని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుకుంటూ కేవలం ఒక చదువులోనే కాకుండా అన్ని రంగాలలో తీర్చిదిద్దేలా ఉపాధ్యాయ చేస్తున్న కృషిని శ్లాఘనీయమని అన్నారు. ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ భారతదేశానికి రాష్ట్రపతి పదవిని చేపట్టిన ఘనుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. విద్యార్థులు గురువుల పట్ల భక్తి శ్రద్ధ అంకితభావం కలిగి ఉండాలని ఆయన సూచించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాటలలో ఉపాధ్యాయుడు దేశానికి వెన్నుముక అని విద్యార్థులందరూ వారు అడుగుజాడల్లో నడవాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయులను పూలు పండ్లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డి జిఎం చేతన్ మాధుర్, కోఆర్డినేటి కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టీ .ఎల్. యన్. శర్మ నాగప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కె.వి.ఆర్, హరినాద్ రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న చెన్నూరు గ్రామ వాసి దంతాల



**కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 5 :**
మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన చెన్నూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దంతాల సుధాకర్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శిల్పా కళావేదిక హైదరాబాద్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా ఉపాధ్యాయ యం ఎల్ సీ శ్రీపాల్ రెడ్డి ద్వారా ఈ అవార్డు తో పాటు నగదు రూ,10,000 లు చెక్ మెమెంటు అవార్డు మెడల్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారుఅందుకోవటం జరిగింది ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోష కరంగా ఉందని, తాను చేస్తున్న సేవలకు తగిన ప్రతి ఫలం లభించ్చిందని ఈ అవార్డు తన భాద్యతను మరింత పెంచిందని ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు నాకు ఈ అవార్డు రావడానికి అందరూ సహకరించారని నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు సుధాకర్ కు హర్షం వ్యక్తం చేశారు.

# పరిధి దాటి వైద్యం చేయొద్దు - వైద్యాధికారి ప్రియంక...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
ప్రథమ చికిత్స కేంద్రాల నిర్వహకులు పరిధి దాటి వైద్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక హెచ్చరించారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ప్రథమ చికిత్స కేంద్రాలు, ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఓపి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. నిర్వహకులు అర్హతకు మించి వైద్యం చేయరాదని, ఇంజక్షన్లు, సేలైన్లు, పెట్టవద్దన్నారు. అనుమతులు లేకుండా రక్త పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బయోవేస్ట్ ను ఎక్కడపడితే అక్కడ పడవేయొద్దని, బయోవేస్ట్ వెహికల్ కు ఇవ్వాలని సూచించారు. ఆమె వెంట వైద్య సిబ్బంది ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి టీచర్లకు సన్మానం...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
అన్నపురెడ్డిపల్లి సెక్టార్ లోని తెలిజర్ల పంచాయతీలోని అంగన్వాడి సెంటర్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడి టీచర్ల హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ అంగన్వాడీ టీచర్ లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ హాజరై అంగన్వాడి టీచర్లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పాటు చేసి 50 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో వారు చేస్తున్న సేవలు మరువలేనివని, గర్భిణీ స్త్రీ నుండి పౌష్టికాహారం అందిస్తూ, పిల్లల బాల్యం అంగన్వాడి కేంద్రంలోనే మొదలవుతుందని, మొదటి గురువు అంగన్వాడి టీచర్ రే అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రమాదేవి, విజయ, కుమారి, భారతీ, శివలక్ష్మి, పుష్ప, నర్సమ్మ,అరుణకుమారి, కృష్ణవేణి, కుమారి, సుధా, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శనివారం 6, సెప్టెంబర్, 2025

## పాల్వంచలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** నూతన జిఎస్‌టి సంస్కరణలలో భాగంగా పేద, మధ్యతరగతి వర్గాల కోసం జిఎస్‌టి స్లాబ్‌లను తగ్గించినందుకు కృతజ్ఞతగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో బీజేపీ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. జిఎస్‌టి సంస్కరణల వల్ల వ్యాపారులు, వినియోగదారులు రెండింటికీ ఉపశమనం కలుగుతుందని వారు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురుపుజోత్సవం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండల విశ్రాంత ఉద్యోగులు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గురుపూజోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులను, సీనియర్స్ ను సన్మానించారు. వీరిలో శ్రీపాద వెంకటేశ్వర్లు ఏ.కోటయ్య, కె.పూర్ణచంద్రరావు, ఎన్.లక్ష్మయ్య, ఎస్.ఆంజనేయులను వారి సేవలను "డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ నోబెల్ గ్రహీత ఆశయాలకు స్పూర్తితో సన్మానించారు. సామాజిక వేత్త, తత్వవేత్త రష్యా రాయబారిగా కూడా నిర్వహించిన మహమేధావి అధ్యక్షులు చింతోజు బ్రహ్మారావు మాట్లాడుతూ మనఅందరికి ఆదర్షప్రాయుడు సాధారాణ స్థాయి నుండి రాష్ట్రపతి స్థాయి కి అర్హులు అయ్యారు. శ్రీపాద లక్ష్మయ్య, కోటయ్య, ఎం.డి.ఖాన్ ప్రశాంగించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం ఎస్.కె.జానిమియా, బి.ఆర్.ఆర్., సుందర్ రావు, బిక్షం, గోవిందరావు, ఇస్మాయిల్, రాఘవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం



**ఇల్లందు, ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) –** దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గురుపూజోత్సవం దినోత్సవాన్ని విశేష ఉత్సాహంతో, అద్భుతమైన వేడుకలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ను వైస్ ప్రిన్సిపాల్ చైతన్య ని, అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్ లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ "గురువు అనేది విద్యార్థుల జీవితాన్ని మార్చగల శక్తి" అని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ గారి ఆలోచనలను స్మరించుకుంటూ, గురువుల యొక్క త్యాగం, కృషి, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలసి పాల్గొని వేడుకను మరింత గౌరవప్రదంగా మార్చారు. ఉత్సాహభరితమైన వాతావరణంలో గ్రూప్ దినోత్సవం విజయవంతంగా ముగిసింది.

## మనుబొతుల కొమరయ్య ధన్యజీవి



**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) –** కార్మిక పక్షపాతి నిరంతర పోరాట యోధుడు, సింగరేణి పెన్షన్ సాధకుడు బొగ్గుగని కార్మిక మనుబోతుల కొమరయ్యని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె. సారయ్య అన్నారు. శుక్రవారం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మనుబొతుల కొమరయ్య 29 వ వర్ధంతి గనులపై ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వర్ధంతి సభను స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో గల కొమరయ్య విగ్రహం వద్ద నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వర్కర్స్ యునియన్ కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ కొమరయ్య సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరని తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటంలో గేరిల్లా పోరులో పాల్గొన్నారని నిరంతరం కార్మిక పక్షాణ అనేక పోరాట లు నిర్మించి హక్కులు సాదించిన ఘనుడని కొనియాడారు. నేడు సింగరేణి విశ్రాంత ఉద్యోగులు అనుభవిస్తున్న పెన్షన్ సాదించిన మహనీడు సింగరేణి బిఐఎఫ్ఆర్ కు పోయినప్పుడు బాయి బాయి తిరిగి సింగరేణి కార్మికుల ను చైతన్య పరిచి సింగరేణిని లాబాల బాటవేసిన మహనేత కొమరయ్య అని సింగరేణి లో డిఎల్ఆర్ కాంట్రాక్టు కార్మికులను 1990లొ పర్మినెంట్ చేయించిన ధన్యజీవి కొమరయ్య అని పేర్కొన్నారు. ఈ వర్ధంతి సభ కార్యక్రమానికి బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ ,సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, గడదాసు నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్,బందం నాగయ్య,సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బోప్పిశెట్టి సత్యనారాయణ, కార్యదర్శి, ఫిట్ కార్యదర్శులు జయరాజ్,దాట్ల వేంకటేశ్వర్లు, యుగంధర్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, బానోత్ బాలాజీ, కొరిమి సుందర్, షబ్బీర్,మంచాల వేంకటేశ్వర్లు, బొల్లి కొమరయ్య, మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ ,తాండ్ర లక్ష్మీ నారాయణ, బాషపాక రవి, చాట్ల గణపతి,రామకృష్ణ చారి,జంగంపల్లి మోజెస్, ఆలెం రాఘవేంద్రరావు, వడ్ల శ్రీనివాస్ ,తిరుమల రావు,వేంగళ రవి, చెరుకు సారయ్య,షెక్ వలి,వీరస్వామి,సుజాత, గుగులొత్ చంద్ర కళ, శామలా దేవి,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞానమని చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును అందించేది ఉపాధ్యాయ వృత్తి

### బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానం అనే వెలుగును అందించేది ఉపాధ్యాయ వృత్తి అని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే గురుతర బాధ్యత మీపై ఉందని, మీరిచ్చే సలహాలు, సూచనలు, మీరు చూపే ప్రత్యేక శ్రద్ధ విద్యా శాఖ బలోపేతానికి ఉపకరిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో నమ్మకముతో బడులకు పంపిస్తారని, అక్కడున్న టీచర్స్, సిబ్బంది వారిని తమ సొంత పిల్లల వలె కంటికి రెప్పలా కాపాడుతూ చూసుకోవాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతగా బ్రతికేలా కాకుండా చెడు అలవాట్లు కు దూరంగా ఉండేలా తీర్చిదిద్దేది, విద్యార్థుల మేధా సంపత్తిని పదును పెడుతూ అంతర్లీన ప్రతిభను మేలుకొలుపుతూ తిరిగి లేని శక్తులుగా ప్రతి ఒక్కరిని తయారు చేసేది ఉపాధ్యాయులే అని తెలిపారు. జ్ఞానాన్ని అందించి వాళ్ళు ఉన్నతమైన స్థానాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ బ్రహ్మకుమారి సమాజం గుర్తించి సన్మానించడం అభినందనీయమని డీఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆర్ వెంకటేశ్వర్లు ,ఎస్ ఐ. రవి బి కే మహేశ్వరి,శాస్త్రి,సురేష్, శ్యామ్,ఋషి, అంజలి ముఖేష్, ప్రియాంక మమత, లక్ష్మీ , భానుమతి తదితరులు పాల్గొన్నారు.

## జీవో 64 అమలును నిలిపివేయాలి

### పాత కలెక్టర్ గెజిట్ ప్రకారమే వేతనాలు చెల్లించాలి

### పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### హాస్టల్ డైలీ వర్కర్లను రెగ్యులర్ చేయాలి

### సమ్మె నోటీస్ అందజేసిన సిఐటియు



**కరకగూడెం,సూర్య(మేజర్ న్యూస్) –** ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు ఇచ్చే వేతనాల్లో జీవో నెంబర్ 64 నిలిపివేసి పాత కలెక్టర్ గెజిట్ ప్రకారమే వేతనాలు చెల్లించాలని, ఇదివరకు పెండింగ్లో ఉండబడిన వేతనాలు తక్షణమే చెల్లించాలని, డైలీ వేస్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. హాస్టల్ డైలీ వేస్ వర్కర్ల సమస్యలు మరింతగా జటిలమవుతున్నాయని ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమవుతుందని వారన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం జీవో నెంబర్ 64 ద్వారా కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తుందని వారన్నారు కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లిస్తున్న వేతనాలు జీవో నెంబర్ 64 ద్వారా చెల్లిస్తే వేతనాలు సగం వరకు తగ్గే అవకాశం ఉందని వారన్నారు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్న వేతనాలు ఉన్నఫలంగా జీవో నెంబర్ 64 ద్వారా తగ్గిస్తే కార్మికులు కుటుంబాలు పూట గడిచే పరిస్థితి లేక ఆర్థిక ,మానసిక ఇబ్బందులకు లోనవుతారని వారన్నారు. ప్రభుత్వం దృష్టి సారించి జీవో నెంబర్ 64 అమలును నిలిపివేయాలని, కార్మికులను రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని ఎడల నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు కొమరం ముసలయ్య, ఏడుల్ల పాపయ్య, చర్ప నరసింహారావు, చంద్రకళ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు



**భద్రాచలం ఆర్‌సి,సూర్య(మేజర్‌న్యూస్)–** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల, స్థానిక భవనంలో అధ్యక్షులు జి.భూషణ్ రావు అధ్యక్షతనలో ఉపాధ్యాయ దినోత్సవం( గురుపూజోత్సవం)కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భూషణ్ రావు మాట్లాడుతూ సమాజాన్ని నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర, ఎంతో ప్రాముఖ్యం కలదని వీరి బోధన ద్వారా నేటి బాలలు ఉత్తమ, క్రమశిక్షణ పౌరులుగా తయారవుతరని తెలియపరిచరి. ఈ కార్యక్రమంలో మాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి. తిప్పన్న సిద్దులు సంఘ కార్యదర్శి జి.వెంకన్న, ట్రెజరర్ ఎస్. హనుమంతరావు, గౌరవ అధ్యక్షులు కె.మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులు వై.రామచంద్రరావు ఉపాధ్యక్షులు జీవి సత్యనారాయణ, పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యత గురించి తెలియజేశారు, ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉపాధ్యాయులను సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ, కే.మాణిక్య కుమారి, జిల్లా కౌన్సిలర్ సిహెచ్ వి నరసింహులు, జి.తులసీదాస్, సుబ్బరాజు, కృష్ణ, డాక్టర్ విజయ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలంలో మర్కోడు రామాలయంలోని గణేశుడు లడ్డు రికార్డ్ స్థాయి





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని మర్కోడు,ఆళ్లపల్లి గ్రామాలలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల్లో కొలువు దీరిన విఘ్నేశ్వర స్వామి తొమ్మిది రోజులు పూర్తి కావడంతో కమిటీ సభ్యులు నిమజ్జన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వినాయకుడి మండపం వద్ద గణనాథుడు తొమ్మిది రోజులపాటు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వరునికి పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శు క్రవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అత్యంత పూజలు అందుకున్న గణేశుడు లడ్డు వేలం పాటలో ఆళ్లపల్లిలో గౌరిశెట్టి శ్రీనివాసరావు,12వేలు, కలుశం నరెడ్ల శ్రీనివాసరావు రూ 8500, అలాగే మర్కోడు రామాలయంలో కోనేటి వీరభద్ర చారి రజిని దంపతులు, వారి కుమారుడు వినయ్ రూ 22,116మండలంలో రికార్డు స్థాయిలో పలికింది.బింగి రవి రమణ దంపతులు రూ 17,116 కలుశాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథుడు విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుమ గ్రామాల్లో శోభయాత్ర నిర్వహించి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు తాళ్లపల్లి రామ్మూర్తి, బూర్ల రాంబాబు,అనుమోల వెంకటేశ్వరరావు, తాటికొండ వెంకటాచారి,కార్తీక్, మల్లికార్జున్,సుబ్బారావు, తాళ్లపల్లి రవి, శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, శేఖర్, చామకూరి నరేష్, సద్గుణచారి,రాము అన్వేష్, వేణు, సాగర్, సతీష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటిడిఏలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు



భద్రాచలం ఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్)- ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, గిరిజన విద్యార్థినీ విద్యార్థులను మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే గురుతర బాధ్యత మీపై ఉందని, మీరిచ్చే సలహాలు, సూచనలు, మీ ప్రత్యేక శ్రద్ధ గిరిజన విద్యాలయాల బలోపేతానికి ఉపకరిస్తుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గిరిజన భవన్లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలో పిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యకు సంబంధించిన అంశాలను కవిత రూపంలో తెలియజేశారు. విద్యార్థుల ఊహలకు ఊపిరిలుదుతూ ఉన్నత స్థానాలను చేరేలా వారిని ఉత్సాహపరిచే ఉపాధ్యాయులందరికీ విద్యార్థులకు గుణ గుణాలు గుర్తిస్తూ గుణాత్మకమైన విద్య వైపు గురిపెడుతూ గమ్యాన్ని చేరేలా శక్తినిచ్చే గురువులందరికీ విద్యార్థుల సాధక బాధలు తెలుసుకుంటూనే సమాజం పట్ల బాధ్యతగా బ్రతికేలా తీర్చిదిద్దే బోధకులు అందరికీ అధ్యాయాలను అభ్యంతరాలను అర్థవంతంగా పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఉపకరించే అధ్యాపకులు అందరికీ ఆచరణాత్మక అంశాలను అచ్చులు పదేలా అందిస్తూ అడిగాడు అండగా ఉండే ఆచార్యులు అందరికీ సగటు మనిషి జీవిత సారాన్ని తమ విషయ పరిజ్ఞానంతో సానబెట్టి సారవంతంగా సముచితంగా చేసే సార్లు అందరికీ విద్యార్థుల మేధా సంపత్తిని పదును పెడుతూ అంతర్లీన ప్రతిభను మేలుకొలుపుతూ తిరిగి లేని శక్తుల ప్రతి ఒక్కరిని తయారు చేసే మేదం లందరికీ తమపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని తప్పునట్లు వారి తనయులను తిరిగి లేని శక్తిగా టీచర్లు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ నా వంశం అమ్మమ్మ తాతయ్య,తన తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయులేనని, మా సొంత అక్క లెక్చరర్ మరియు నాసాధర్మచారిని ఉపాధ్యాయురాలేనని పూర్తిగా ఉపాధ్యాయ వృత్తిపై చిన్ననాటి నుంచే తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. గతంలో ట్రైనింగ్ పీరియడ్ సమయంలో విద్య, వైద్యంపై పరిశీలన చేయడం జరిగిందని, తాను జాయింట్ కలెక్టర్ గా ఉన్న సమయంలో పలుచోట్ల విద్యా ప్రగతికి సంబంధించి ప్రయోగాలు కూడా చేశానని తెలిపారు. ఐటీడీఏ పీవో గా పని చేస్తే, అనేక అంశాలు తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, జీపిఎస్ పాఠశాలల్లో గురుకుల కాలేజీలను కలిపి 35వేల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, గిరిజన విద్య బలోపేతం కావడానికి మీ అందరి సహకారంతోటే ఏ ప్రోగ్రాం చేసిన అది మీ ద్వారానే పోవాలి అది తప్పనిసరిగా పిల్లలకు అందే విధంగా ఉద్దీపకం ప్రవేశపెట్టడం జరిగిందని దాని ద్వారా మంచి రిజల్ట్స్ వచ్చాయని,ప్రాథమిక విద్యలో పునాది గట్టిగా పడితేనే అది హై స్కూల్ లెవెల్లో గాని పై చదువులో కూడా తీసుకెళ్లేది ప్రైమరీ ఎడ్యుకేషన్ కాబట్టి అది మనం బాగు చేసుకుంటే మనకు మంచి రిజల్ట్ వస్తాయని ఉద్దేశంతో క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పిస్తే మన పిల్లలకు కూడా మంచిగా ఉంటుందని అన్నారు. హై స్కూల్ లెవెల్ లో చదివే విద్యార్థులకు విద్య అనేది బలోపేతం అవుతుందని




అది దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో నమ్మకముతో బదులకు పంపిస్తారని, అక్కడున్న టీచర్స్, సిబ్బంది వారిని తమ సొంత పిల్లల వలె కంటికి రెప్పలా కాపాడుతూ చూసుకోవాలని అన్నారు. సమాజంలో మనం అందరితో ఇంజనీర్స్, డాక్టర్స్ అవసరం పడ్డప్పుడే మనము వారితో కనెక్ట్ అవుతారని, పుట్టిన ప్రతి ఒక్క బాబు గాని పాప గాని మెజార్టీ భాగము వాళ్ళ యవ్వనం వాళ్ళ పరిస్థితి ఏదైనా ఉందంటే అది విద్యాశాఖ మాత్రమే అని, పిల్లలు ఏమీ తెలియని పసిపిల్లలను తల్లిదండ్రులు ఎక్కడి నుంచో తీసుకువచ్చి మన పాఠశాలల్లో చేర్పిస్తారని వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఎవరెస్టు శిఖరం ఎక్కించే స్థాయికి వాళ్ళకు జ్ఞానాన్ని అందించి వాళ్లు ఉన్నతమైన స్థానాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ మరి ఒకసారి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 116 ఇన్స్టిట్యూషన్లకు మెడికల్ కిట్లు అందించారు. ఆశ్రమ పాఠశాలలు,పదవ తరగతి నూటికి నూరు శాతం పరీక్షా ఫలితాలు సాధించిన ఆయా పాఠశాలల హెడ్మాస్టర్ లను, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ టీచర్లుగా ఎంపికైన వారికి పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా టీచర్స్ డే సందర్భంగా ఉద్దీపకం టు రూపకల్పనలో సహాయ సహకారాలు వార్డీన్లకు ప్రత్యేకంగా పురస్కారాలను అందజేశారు. బిఈడి కళాశాల మరియు డి ఈ డి కళాశాలలో 100% ర్యాంకులు సాధించినందుకు లెక్చరర్లకు మెమొంటో శాలువాలతో సత్కరించారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఏసీఎంవోలు ఏటిడిఓ లకు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమేష్, రాములు, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, జీసిడివో అలివేలు మంగతాయారు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది,పీఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి దాకా

### అత్యున్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి రాధాకృష్ణను

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు




ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మైలారం పాఠశాలలో అనంతోగు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఐక్యతతో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం కొమరం లాలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి దాకా అత్యున్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి రాధాకృష్ణ అని ఉపాధ్యాయులు కొనియాడారు. గొప్పతత్వవేత్త,విద్యావేత్త రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని స్మరించుకుంటూ వేడుకను జరుపుకోవడం అందరికీ గర్వకారణం ఉపాధ్యాయులు సమాజ నిర్మాణములో కీలకపాత్ర వహిస్తూ విద్యార్థులలో జ్ఞానం, నైతిక విలువలు, బాధ్యతా భావం, సేవాదృక్పథం నింపుతారు.ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యాంశాల బోధకుడు మాత్రమే కాక, భవిష్యత్ తరాలను తీర్చి దిద్దే శిల్పిఅని ఈ సందర్భంలో అందరూ గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను స్మరించుకోవడం వారికి గౌరవం అర్పించడం సమాజంలో విద్యవిలువను వ్యాప్తి చేయడం మనందరి కర్తవ్యమని ప్రతిజ్ఞ చేశారు.మంచి విద్యార్థి దేశానికి భవిష్యత్ నాయకుడు, మంచి ఉపాధ్యాయుడు దేశానికి ఆ భవిష్యత్ నాయకుడిని తయారు చేసే శిల్పి “అన్న నినాదాన్ని ప్రతి ఉపాధ్యాయుడు హృదయపూర్వకంగా ఆచరించాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో కుంజ రామయ్య, కుమార్ రాజా, కల్తి లక్ష్మీనారాయణ, రవి, శ్రీను స్వరూప,నీలావతి,రమేష్ నెహ్రూ,చిన్న, సర్వేష్, జి. రామయ్య, సమ్మక్క వెంకటరమణ పాల్గొన్న వారికి శాలువాలతో సత్కారం చేసి మెమొంటోలు అందజేశారు.

## విత్తన సేకరణలో జూలూరుపాడు ఉన్నత పాఠశాలకు మొదటి స్థానం

### మెమెంటో,ప్రశంస పత్రం, రూ 5 వేలు అందించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – విత్తన సేకరణ అంశంలో జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానంలో నిలిచి ప్రశంస పత్రం,5 వేల రూపాయల నగదు బహుమతిని అందుకుంది.జిల్లా కలెక్టర్ సూచనలతో మండలంలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు గత నెల ఆగస్టులో విత్తన సేకరణ అనే అంశంపై పోటీ నిర్వహించారు.పోటీలు కాంప్లెక్స్ స్థాయి,మండల స్థాయి విత్తన సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ పోటీల్లో జూలూరుపాడు కాంప్లెక్స్ స్థాయి,మండల స్థాయిలో జూలూరుపాడు ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది.విత్తన సేకరణ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుల ప్రోత్సాహంతో సుమారుగా 156 రకాల విత్తనాలను సేకరించి ప్రథమ స్థానంలో నిలిచారు.ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 5న కలెక్టర్ సమక్షంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా రూ 5వేల పురస్కారాన్ని, మెమొంటో,ప్రశంస పత్రాన్ని పాఠశాల ఉపాధ్యాయిని లు నిమ్మగడ్డ ఉమా, సూరపనేని శాంతికుమారిలు అందుకున్నారు. మొదటి స్థానంలో నిలిచి బహుమతి పొందిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయులను కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈఓ ప్రశంసించారు.

## గణేష్ మండపాలను సందర్శించిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కార్మిక ప్రాంతమైన, నాలా ఏరియా, గౌతమ్ పూర్, మిలీనియం కాలనీ, రామవరం 07 నెంబర్ బజార్ రెడ్డి బ్రదర్స్, ప్రశాంతి నగర్ లలో ఉన్న గణేష్ మండపాలను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే అందరూ కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉంటూ,ఎవరి మత ఆచారాలను బట్టి వారు పండుగలు నిర్వహించుకోవడం వల్ల ఎవరికీ ఇబ్బంది కలగకుండా సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాగుండాలని,ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పూజా కార్యక్రమలలో పాల్గొని, దేవుని ఆశీస్సులు పొందాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాల తో, అష్టఐశ్వర్యాలతో, ప్రశాంత జీవనం కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,ఆ ఏరియా భక్తులు ఏరియాలోని బస్తీవాసులు, భక్తులు, నాయకులు, కార్యకర్తలు,హితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తైక్వాండో డే వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– ఇంటర్నేషనల్ తైక్వాండో డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిఈఆర్ క్లబ్‌లో భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తైక్వాండో డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ బి ఇన్స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడ అయినా తైక్వాండో క్రీడ ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. పిల్లలంతా చదువుతోపాటు తైక్వాండో క్రీడను కూడా తప్పకుండా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండీ మక్బుల్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ సమియుద్దీన్, జనరల్ సెక్రెటరీ ఎల్ రమేష్ కుమార్, ట్రెజరర్ ఎస్ కే యాకుబ్ పాషా, ఆర్గనైజర్ సెక్రెటరీ రవి కిరణ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాకర్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించిన వాకర్స్



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం జూలూరు పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మార్నింగ్ వాకర్స్,ఆరోగ్య జీవన యాత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు,ఎదలపల్లి వీరస్వామి, కృష్ణ, మత్రు, ప్రసాద్, యోగ గురువు వేల్పుల బోస్ లకు శాలువాలు కప్పి సన్మానించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారు ఉన్నత స్థాయిని అందుకునేలా తీర్చి దిద్దే గురువులను సన్మానించుకోవడం సంతోషకరమని మార్నింగ్ వాకర్స్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమను సత్కరించిన వాకర్స్ సభ్యులకు ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు.

## మొహమ్మద్ ప్రవక్త ఆశయాల సాధనే ప్రతి ముస్లిం ప్రధాన లక్ష్యం కావాలి




### జామే మజిద్ కమిటీ అధ్యక్షులు ఎం డి. ఫయాజ్ ఉల్ హుస్సేన్

### పాల్వంచలో ఘనంగా మీలాదున్నబి వేడుకలు

### ఊహించని రీతిలో శాంతి ప్రదర్శన

### పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – మొహమ్మద్ ప్రవక్త ఆశయాల సాధనే ప్రతి ముస్లిం ప్రధాన లక్ష్యం కావాలని, ఉర్దూ ఘర్ చైర్మన్, జామే మజిద్ కమిటీ అధ్యక్షులు ఎం డి. ఫయాజ్ ఉల్ హుస్సేన్ అన్నారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణ పరిధి లోగల అబ్దుల్ కలాం టవర్ కు సమీపంలో ఉన్న జామే మసీద్ లో మిలాదున్నబి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చేసే ప్రత్యేక నమాజుల అనంతరం, పట్టణం లో ఉన్న పలు మజీద్ లకు చెందిన ముస్లింలు ప్రధాన మజీద్ అయిన జామే మజీద్ కు చేరుకొని ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో సుమారు పది కిలోమీటర్ల మేరకు జులుసే మొహమ్మద్ (శాంతి ప్రదర్శన) నిర్వహించారు. జామే మజీద్ మౌలానా సర్ఫరాజ్ ఆలం ఖాద్రి ఆధ్వర్యంలో, జామే మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, ఇబ్రహీం ల నేతృత్వంలో భారీ శాంతి ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామే మజీద్ నుండి ప్రారంభమైన శాంతి ప్రదర్శన శాస్త్రీ రోడ్డు, అప్సరా సెంటర్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్, బస్టాండ్, బీసీఎం రోడ్, అంబేద్కర్ సెంటర్, కిన్నెరసాని రోడ్ మీదుగా ప్రదర్శన తిరిగి మజీద్ కు చేరుకుంది. ఈ సందర్భంగా నటరాజ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఫయాజ్ మాట్లాడుతూ సుమారు 1500సంవత్సరాల క్రితం మొహమ్మద్ ప్రవక్త జన్మించారని అన్నారు.ఆనాడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా, మేసులు కుంటూ, వక్రమార్గన వెళుతున్న ఎందరిని సక్రమార్గన నడిపించిన ధీ శాలి ప్రవక్త అన్నారు. బానిసను సోదరుడిగా చూడమని, వారిని విముక్తి చేయటం గొప్ప పుణ్య మని ప్రవక్త బోధించారన్నారు. మొహమ్మద్ ప్రవక్త కేవలం ఆధ్యాత్మిక నాయకుడే కాదు, సమాజ నిర్మాత కూడ అన్నారు.అంతే కాకుండా భిన్న మతాలు,వర్గాలు కలిసి కట్టుగా జీవించగలరని ఆయన ఆచరణలో నిరూపించ గాలిగారన్నారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సమాజానికి చేసిన బోధనలు కేవలం ముస్లింలకే పరిమితం కావని, అవి సర్వ మానవళి అందరికి వర్తిస్థాయన్నారు. మానవళి విమోచకుడిగా, న్యాయం, సమానత్వం, దయ, కరుణలకు ప్రతి రూపంగా ప్రవక్త 1500 సంవత్సరాల క్రితం జన్మించారన్నారు. మానవులందరు దేవుని దృష్టిలో సమానులే, ఎవరికీ ఎవరిపై ఎలాంటి అధిఖ్యత లేదని నిరూపించిన వ్యక్తి ప్రవక్త అన్నారు. అయన యూద్దాన్ని కాకుండా శాంతిని ప్రోచాహించేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ కార్యదర్శి ఎం డి ఇబ్రహీం ఖురేషి, కోశాధికారి ఎస్ కె మీరా సాహెబ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఎం డి. జైనుల్లా బుద్దీన్, కమిటీ భాద్యులు ఎండి అక్బర్, రహీం, మౌలానా, మస్తాన్, పలు మసీదులకు చెందిన మౌజన్లు, ఇమాములు, ముస్లిం యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి ప్రదర్శన సాఫీ గా సాగేందుకు సహకరించిన పాల్వంచ పోలీస్ అధికారులకు, సిబ్బందికి కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### 57 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికై ఉపాధ్యాయులు పాటుపడాలి

### ముఖ్య అతిథి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి బి నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులుగా నేర్చుకుంటూనే తరగతి గది లో విద్యార్థుల సర్వతోముఖభి వృద్ధి కై పాటుపడాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ప్రతి విషయాన్నీ తాము ముందుగా చదువుకొని విషయం పై పట్టు పెంచుకోవాలన్నారు. విద్యార్థులు హోంవర్క్ చేసేలా చూడాలన్నారు. విశిష్ట అతిథి అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడుగా వృత్తిని చేసిన రోజులను స్మరించుకుంటూ, ఉపాధ్యాయుల బోధనా విధానాలను బట్టే విద్యార్థులు వారి జీవితాల్లో చిరస్థాయి గా గురువులను గుర్తుంచుకుంటారని అన్నారు. తాను విద్యార్థిగా, ఉపాధ్యాయుడుగా ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్నని పనిచేసానని, రాష్ట్ర, దేశ స్థాయి లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నా అని అన్నారు. శాసన సభ్యులుగా ఎదగటానికి తనకు పేగుబంధం ఉన్న ఉపాధ్యాయులు ఎంతో సహకరించారని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు అందరు తన దృష్టిలో ఉత్తమ ఉపాధ్యాయులే అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్య పై మంచి విజన్ ఉన్నదని,విద్యాశాఖాను తన దగ్గరే ఉంచుకొని ప్రత్యేక సంస్కరణలు తెస్తున్నారు అని అన్నారు. జిల్లా విద్యాశాఖాదికారిణి నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం లు చేయటానికి మండలం స్థాయిలో రూ 5000 లు, జిల్లా స్థాయిలో రూ 15000 వేలు ప్రత్యేక నిధులు మంజూరు చేసారని, జిల్లా వ్యాప్తంగా 57 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ను గుర్తించి వారికి శాలువా, ప్రశంస పత్రము, జ్ఞాపిక లను అందచేస్తున్నట్లు తెలిపారు ట్రైనీ కలెక్టర్ సౌరభ శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. తన గురువు ఈ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అని కొనియాడారు. నేను ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్నానని ఒక గురువు దగ్గర విద్య నేర్చుకుంటున్నానని ఇప్పటికే ఈ కలెక్టర్ గారి దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమం తో పాటుగా జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విత్తనాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 23 మండలాలలోని ప్రథమ స్థానంలో నిలిచిన 23 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించడం జరిగినది. కార్యక్రమం ప్రారంబానికి ముందు పలు పాఠశాలల విద్యార్థులు చేసిన స్వాగత నృత్యాలు అద్భుతంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ లు నాగరాజ శేఖర్, సైదులు, సతీష్, అన్నమణి, పరీక్షల విభాగం అధికారి మాధవరావు, డిసిఇబి సెక్రెటరీ నీరజ, కొత్తగూడెం ఎంఈఓ. మధురవాణి, ప్రధానోపాధ్యాయులు పద్మలత, రమాదేవి, కార్యక్రమ నిర్వహణ బాధ్యులు జంకిలాల్, బాలాజీ, నరేష్, ప్రేమ్., ప్రెస్ ఇంచార్జ్ షేక్ దస్తగిరి,. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాలల భవిష్యత్తు కాపాడుకుందాం తరలిరండి

**రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం....**

**ఎస్సీ వర్గీకరణ, జీవో నెంబర్ 99 పాపం ఎమ్మెల్యేలదే...**

**రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలి...**

**ఈనెల 8న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి....**

**జాతీయ మాల మహానాడు నాయకుల వెల్లడి**



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** మాలలకు, దాని అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో 99 ని వెంటనే రద్దు చేసి, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలని, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, 99 జీవో ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని కోరుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల నేపథ్యంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకృతి ఆశ్రమంలో శుక్రవారం పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు,జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానంతో మాల దాని అనుబంధ కులాల విద్యార్థులకు విద్యా, ఉద్యోగ సీట్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని,మాల విద్యార్థుల భవిష్యత్ అంధకారంగా మారిందని,మాలల ఉనికికి ప్రమాదంగా మారిన జీవో నెంబర్ 99 ని ప్రభుత్వం వెంటనే సవరించాలని, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించేలా జీవో ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ, జీవో నెంబర్ 99 పాపం రాష్ట్రంలోనే 119 మంది ఎమ్మెల్యేల దేనని అందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు ఈనెల 8న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి జరగనున్నదని, దానిలో భాగంగా జిల్లాలో ఐదు నియోజకవర్గ కేంద్రాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి జరగనున్నదని,ఈ కార్యక్రమానికి మాల సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నాయకులు పల్లంటి రమేష్, కూరపాటి దాసు, మద్దేటి జయమ్మ, ఎల్ఐసి ఈశ్వరయ్య, బర్ల వెంకటరత్నం, మెల్లం పురుషోత్తం, దాసరి లిఖిత్, ఉండి గాంధీ, మాధవ్ సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ డివిజన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**విద్యార్థులు గత చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది**

**మునిగడప పద్మా వెంకటేశ్వర్లు**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల రామవరం 16వ డివిజన్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక నెహ్రూ బస్తీలో జరిగిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న నగర ప్రముఖులు మునిగడప పద్మ, న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో వింత పోకడలు ,విష సంస్కృతులతో తల్లి, తండ్రి, గురువు పట్ల నేటి యువత ప్రదర్శిస్తున్న తీరు చాలా ప్రమాద భరితముగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువు పట్ల విద్యార్థులు వినమ్రత, విధేయతలతో ఉండాల్సిన నేటి తరం కొంతమంది విద్యార్థులు వినయ ,విధేయతలను విస్మరించి గురువు గౌరవాన్ని దిగదార్చుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వకాలంలో గురువు అంటే ఎంతో గౌరవం ఉండేదని, ఎలాంటి జీతభత్యాలు లేని రోజుల్లో గురువులకు శిష్యుడు ఇచ్చిన గురుదక్షిణతో వారి కుటుంబాన్ని గడుపుకుంటూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఆనాటి సమాజం భవిష్యత్ తరాలకు ఎంతో ఆదర్శంగా నిలిచారని చరిత్ర చెబుతుందని, నేటి సమాజంలో అక్కడక్కడ గురువులు ప్రదర్శిస్తున్న తీరు కూడా భయాందోళన కరముగా ఉందన్నారు. అందుకే నేటితరం ఉపాధ్యాయులు, విద్యార్థులు గత గురువుల స్థాన చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ఉద్ఘాటించారు. అందుకే అంగన్వాడీ సెంటర్ల ద్వారా చిన్నతనం నుండే గురువు పట్ల గౌరవభావం కలిగేటట్లుగా ఇక్కడ విద్యార్థులు తయారవుతున్నారని ఇది చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఒకప్పుడు ఆది గురువు అమ్మ అయితే నేడు అంగన్వాడి సెంటర్లలో గర్భం దాల్చిన నాటి నుండి శిశువు జన్మించి అంగనవాడి సెంటర్లలో అక్షరాభ్యాసం నేర్చుకోవడం వరకు ఆది గురువు పాత్రను అంగన్వాడీ టీచర్లు, ఆయాలు స్వీకరించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్(19) లోని తల్లిదండ్రుల ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ ఎన్ సరోజ, రమాదేవి ,జయ,లను శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించి



ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 19వ సెంటర్లో టీచర్ సరోజ పిల్లల పట్ల ఎంతో అంకితభావంతో విద్య తో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే ఇతర జాతీయ పండుగలను నిర్వహించి చిన్నారులకు అవగాహన కల్పించడం ఆమెకు వృత్తి పట్ల ఉన్న గౌరవం గొప్పదని కొనియాడారు. అంగన్వాడీ టీచర్స్ తమకు ఓనమాలు దిద్దించిన ఆ చిన్నారుల చేతి ముద్రలతో కూడిన జ్ఞాపిక ఫోటోలను టీచర్స్ కి అందించారు . అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో రంగు సింధు, సంతోషి, బ్రీజిట్, కళ్యాణి, ప్రభావతి, తల్లులు రాజ్యలక్ష్మి, శ్రావణి, కళ్యాణ్, విద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## హోమం పూజలు నిర్వహించిన కొల్లు పద్మ దంపతులు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శ్రీనగర్ లో సీనియర్ మాజీ తాజా ఎంపీటీసీ విశ్వహిందూ పరిషత్ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారు కొల్లు పద్మ దంపతులు శుక్రవారం హోమం పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవరాత్రులు పూజలు నిర్వహించి గౌరమ్మ తనయుడుని గంగమ్మ ఒడిలోకి పంపే సమయం రానే వచ్చిందన్నారు. మండపాలలో అంగరంగ వైభవంగా తీరొక్క ప్రసాదాలతో ఆ బొజ్జ గణపయ్య ని పూజించి. భక్తులకు అన్న ప్రసాదం తినిపించి మమ్మల్ని అందరినీ చల్లగా చూడమని వేడుకున్నారు. ఆ గణేష్ ని మళ్ళీ వచ్చే సంవత్సరం తిరిగి రావయ్యా అంటూ నిమజ్జనం చేస్తున్న ప్రతి ఒక్కరూ గోదావరి దగ్గర జాగ్రత్తలు పాటిస్తూ జాగ్రత్తగా వెళ్లి రావాలని, ఇంటి దగ్గర మీకోసం మీ కుటుంబం ఎదురు చూస్తు ఉంటుందని మర్చిపోవద్దన్నారు.

# వైల్డ్ లైఫ్ అడవిలో వణ్యప్రాణులను సంరక్షించాలి





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** వన్యప్రాణులను సంరక్షించి వాటి సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ కన్జర్వేషన్ ప్రిన్సిపల్ సిసిఎఫ్ డాక్టర్ సువర్ణ, హైదరాబాద్ డాక్టర్ భీమ నాయక్, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ కిష్టగౌడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ కృష్ణమాచారి అన్నారు. అడవి బాటన కాలి నడకతో ఫారెస్ట్ సిబ్బందితో వైల్డ్ లైఫ్ లో అడవిలో జంతువులు వేటాడడం, కొత్తగా పోడు భూములు నరికిన కలప స్మగ్లింగ్ చేసిన అడవిలో ఉన్న వన్య ప్రాణుల నీటి కుంటల తొట్లను, వివిధ రకాల వృక్షజాతి మొక్కలు పరిశీలించుకుంటూ శుక్రవారం రేగళ్ల రేంజ్ పరిధిలోని రంగాపురం బేస్ క్యాంపు చేరుకొనిఈగిల్స్ నెక్స్ట్ క్యాంపింగ్ సైట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసిఎఫ్ ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ వన్యప్రాణులు జీవవైవిద్యం పెంచడానికి గడ్డి మైదానాలు అభివృద్ధిపై ఫారెస్ట్ సిబ్బందికి సూచనలు చేశారు. గ్రాస్ క్లాత్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ జస్వంత్ ప్రసాద్, కిరణ్ కుమార్, ఫారెస్ట్ సిబ్బంది బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని సంస్కరించే ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**షేక్ అబ్దుల్ బాసిత్**







**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన దీపంతో సమాజాన్ని సంస్కరించే ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సమాజం లో ఎంత గొప్ప స్థానం లో ఉన్న, వారంతా ఒకప్పుడు ఓనమాలు నేర్చుకున్నది ఉపాధ్యాయుల వద్దనే అని, మీరు నేడు ఉన్న స్థాయి వారు ఇచ్చిన వరమేనని, కనుక మీరు ఎంత ఉన్నత స్థానంలో ఉన్న. ఉపాధ్యాయులను మాత్రం గౌరవించడం మరువరాదని కోరారు. నేడు విద్య వ్యాపార వస్తువు గా మారిపోయిందని ఉపాద్యా వృత్తి అంటే గౌరవం లేకుండా పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను సదా గౌరవం భావం తో చూస్తూ వారి వద్ద జ్ఞానాన్ని అర్థించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి దేశ సేవ చేయాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని కీర్తిస్తూ తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో చేసిన ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు అలరించాయి. ఆతరువాత విద్యార్థులు తమ తమ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, లక్ష్మీ ప్రసన్న, నసరత్ సరస్వతీ, సల్మా, విజయ లక్ష్మి, జేఫీషా, ఖాజా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# నూతన డైరెక్టర్‌ను సన్మానించిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో, సింగరేణి సంస్థలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం )గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మోకాల తిరుమల రావు ని వారి ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా, అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ కార్యదర్శి ( పి. మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి, సురక్షిత ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు కార్మికుల సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించేందుకు తిరుమల రావు ముందుండాలని ఆకాంక్షించారు. సింగరేణి ప్రాంతంలో చిన్న కుటుంబంలో జన్మించి, కష్టపడి ప్రతిభతో ఉన్నత స్థానాన్ని అధిరోహించిన ఆయన విజయం అనేక పేద, చిన్న కుటుంబాలకు ఆదర్శప్రాయమైందన్నారు. ఈ సందర్భంలో ఆయనకు హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్, బి.రామ్ సింగ్, బి.సుందర్, రంజిత్, అశోక్, రఘురాం, లచ్చిరాం, ఠాగూర్, రవీందర్, ఇనపనూరి నాగేశ్వరరావు, నిర్మల రాకేష్, సాగర్, విజయ్, కొమ్ము నాగేశ్వరరావు, వినోద్, అశ్విని, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన వెంకటరెడ్డి,మంగీలాల్ నాయక్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని మాచిన పేట గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మాచినేని పేట తండాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా లబ్ధిదారుల శంకుస్థాపన చేసిన అనంతరం మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.జూలూరుపాడు మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదలకు ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని మంగీలాల్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లచ్చు నాయక్,లకావత్ రమేష్,గోలి వెంకటేశ్వర్లు,మెంతుల కృష్ణ, భుక్య అనిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపై 11 శాతం దిగుమతి సుంకం తగ్గింపు నోటిఫికేషన్ రద్దు చేయాలి

## టిపిఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – కేంద్రం పత్తి దిగుమతి సుంకాన్ని 11% తగ్గిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. మద్దతు ధర కంటే తక్కువ ధరకు దేశ రైతులు పత్తిని అమ్ముతున్నారని, దిగుమతి సుంకం తగ్గిస్తే మరింత ధర తగ్గి పత్తి దేశ రైతుల ఆత్మహత్యలు పెరిగే పరిస్థితి ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతామని పీఎం చెప్పిన మాట బూటకమని, అమెరికా పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి మన దేశ దిగుమతి సుంకం 11% తగ్గించడం వల్ల దేశ పత్తి రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అలాగే దిగుమతి సుంకం తగ్గించడం వల్ల చేపలు పాలు కోళ్ల రైతుల పై తీవ్ర ప్రభావం పడి నష్టపోయే ప్రమాదం ఉన్నది, దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందని, రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా గత 11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2ం50% స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు రూ 10వేల 75 లు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు రూ.2365 నష్టం కలిగిస్తున్నారని అన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారని ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36% ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని. రాష్ట్రాలలో,మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67% వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుదిబండగా మారే విదేశీ పత్తిపై 11% సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10,075 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఉధృత ఆందోళనలకు మాతోటి కలిసొచ్చే సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గని ప్రమాద ఘటనల్లో కారుణ్య వారసులకు డిగ్రీ విద్యార్హత ఉంటే గ్రేడ్-3 క్లర్క్ పోస్టులకు అర్హత



సంస్థ సి అండ్ ఎండీ ఆదేశాల మేరకు సింగరేణి యజమాన్యం, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) మధ్య ద్వైపాక్షిక ఒప్పందం

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్–3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిన నేపథ్యంలో సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ జీఎం(పర్సనల్) ఐఆర్, పిఎం ఛాంబర్ లో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుంది. 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్, మెకానికల్,ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్,ఫిట్టర్, వెల్డర్) కోర్సుల తో పాటు తాజాగా ఈ ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ -3 క్లర్కు ఉద్యోగాలను క ల్పి ం చ డా ని కి నిర్ణయించడం జరిగింది. అయితే గని ప్రమాదం లో మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే ఏదైనా డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్కు పోస్టు కు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో సింగరేణి యజమాన్యం తరపు న జీఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జీఎం(యూజి) వై.రాఘు రామి రెడ్డి, జీఎం(హెచ్ఆర్డి) వెంకట రామి రెడ్డి, జీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) తరపున అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్,అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ లు కే.సారయ్య, వై.వి.రావు, ఏజీఎం(పర్సనల్) కే.అజయ్ కుమార్, ఏఐటియూసి కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.రమణ మూర్తి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహం....



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-క్లస్టర్, మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళిక**
**-క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు స్టేడియంలో ప్రత్యేక శిక్షణ, -ఖమ్మం జిల్లాలో మంచి స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి, -పాఠశాలలో క్రీడల నిర్వహణపై పి.డి., పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలో క్రీడల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుపై అధికంగా దృష్టి సారించడం వల్ల క్రీడలు ఆడటం పట్ల విద్యార్థులకు కొంత ఆసక్తి తగ్గిందని అన్నారు. విద్యార్థులు ఫిజికల్ ఫిట్నెస్ తో ఉండటం, క్రీడలు ఆడటం చాలా కీలకమని



అన్నారు. జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థికి వారానికి 150 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ తప్పని సరిగా చేసేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో ఫిజికల్ యాక్టివిటీ, క్రీడలకు సంబంధించి రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, డంబెల్స్, ఇతర క్రీడా పరికరాలను పంపిణీ చేశామని అన్నారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీ స్థలం, గ్రౌండ్ లెవెలింగ్ స్థానిక సంస్థల సహకారంతో చేపట్టాలని అన్నారు. విద్యార్థులు రెగ్యులర్ గా క్రీడలు ఆడితే చదువులో కూడా బాగా శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో క్లస్టర్, మండల స్థాయిలలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని, పిల్లల మధ్యలో స్నేహ పూర్వక పోటీ పెరిగేలా చూడాలని, ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి అందాలని అన్నారు. క్రీడా పోటీలలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్టేడియంలో ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపాలని అన్నారు. మన జిల్లాలో విద్యార్థుల మధ్య స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాల కరికులంలో క్రీడలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా క్రీడల నిర్వహణకు టైం టేబుల్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖాధికారి సునీల్ రెడ్డి, పి.డి.లు, పి.ఈ.టీలు, స్పోర్ట్స్ స్టేడియం కోచ్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగా ప్రవేశం చేసిన హనుమాన్ నగర్ గణనాథుడు

## - వైభోగమేతంగా హనుమాన్ నగర్ గణేశుని శోభ యాత్ర



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
విఎం బంజర్ హనుమాన్ నగర్ లో వినాయక చవితి నవ రాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభోగంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో హనుమాన్ నగర్ వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలోని వినాయకుడు 9 రోజులు పూజలు అందుకుని గంగమ్మ వడికి నిమర్జన శోభ యాత్ర ఊరేగింపుతో పయనమైయ్యాడు. హనుమాన్ నగర్ గణేష్ మండప కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి అత్యంత భక్తి శ్రద్దలతో వినాయక నిమర్జన శోభ యాత్రతో గణేశుని గంగమ్మ వడికి చేర్చి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ముగించారు. స్వామివారు ప్రత్యేక అలంకరణతో దేదిప్యమానంగా వెలుగొందుతూ విద్యుత్ కాంతులలో భక్తులకు కన్నుల విందుగా దర్శనమిచ్చాడు. నిమర్జన శోభ యాత్రలో మాతాబుల కాంతులు ధ్వనులతో, తీన్ మార్ డప్పులకు లయబద్ద నృత్యాలు చేస్తూ శోభ యాత్రలో భక్తులు కేరింతలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విఎం బంజర్, పెనుబల్లి గ్రామ పురావిధుల్లో ఊరేగుతున్న పార్వతి పుత్రుడుకి భక్తులు స్వామి వారికి నీలారబోసి పాదాలు కడిగి గణపతికి దీప నైవేద్య సమర్పించి హరతులు పట్టారు. నవ రాత్రి పూజలు అందుకున్న వినాయకుడు చెంత వున్న 9 కేజీల మహాలడ్డు ప్రసాదాన్ని కమిటీ నిర్వహించిన వేలం పాటలో భక్తులు చీదరాల సుబ్బారావు రూ.10,116 లకు దక్కించుకున్నారు. ఏఎస్ఐ ఐ. చెన్నారావు, కానిస్టేబుల్స్ కే. సురేష్, బి. వెంకటేశ్వరావు, కమిటీ పెద్దలు, లడ్డు ప్రసాదాన్ని చీదరాల సుబ్బారావు కి అందించారు. హనుమాన్ నగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పూజారులు శ్రీరంగం నరసింహ చార్యులు, శ్రీరంగం శ్రీనివాస చార్యులువేద మంత్రాలతో శాస్త్రృత్తంగా శోభయాత్రను విజయ వంతంగా పూర్తి చేసి విగ్నేశ్వరుడిని గంగమ్మ వడికి చేర్చి నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ దాతలు గుగులోతు హనుమాన్ శిరీషా దంపతులు, సహాయ సహకారకులు కొప్పుల గోవిందరావు, గణేష్ మండప కమిటీ సభ్యులు మల్లెల శ్రీనివాసులు, కారుమంచి ఆనంద్, వంగా చెన్నారావు, వంగ ముత్యాలరావు, మల్లెల సాయిరామ్, మల్లెల నరసింహారావు, వాకా మధు, వెంకీ, భాస్కర్, బోడ వెంకటేశ్వరావు, కిరణ్, కిషోర్, నాగరాజు, నవనీత రెడ్డి, బాల గణేష్, ఇనుమల సాంబశివరావు, పెద్దబ్రోలు, ప్రసాద్, నాగ పూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# భావన్నపాలెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి

## -మండల సిపిఎం పార్టీ డిమాండ్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం భువనపాలెం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సర్వేలో అనేక సమస్యలు వెలుగు చూసాయి. ఈ సందర్భంగా జరిగిన సభ గ్రామ శాఖ కార్యదర్శి దేవర నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ,వీధిలైట్లు వెలగక మూడు నెలలు అవుతుందని అన్నారు.కనీసం బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా కనపడటం లేదని, ప్రజలు విషరాలతో ఇబ్బంది పడుతున్నారని, అక్కడ మురికి నీటితో వీధులు ఉన్నాయని అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు చేయించుకొని ,200 మందికి గత నాలుగు నెలల నుండి పెండింగ్ కూలి ఇవ్వకుండా నిలుపుదల చేశారని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ ఉన్న కూలీలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం.

తిరుపతిరావు మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ. చిరంజీవి, చిమట. విశ్వనాథం, ఈడ వెంకటేశ్వరావు, సంపసాల వెంకటరామయ్య, కృష్ణ శెట్టి కృష్ణ, పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ గణేష్ మండపం 30వ వార్డ్ లో మహానదానం

## . కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి సహకారంతో అన్నదాన కార్యక్రమం.



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ గణేష్ మండపం 30వ వార్డ్ లో మహన దానం కొప్పుల భద్రయ్య నగర్ నందు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి సహకారంతో అన్నధాన కార్యక్రమాన్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ హరినాద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఇటువంటి గొప్ప ఆలోచనలు గొప్పవారికే వస్తాయని మునుముందు ఇటువంటి మంచి కార్యక్రమాలు ఇంకెన్నో చేస్తారని అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రవి మరియు గణేష్ ఉత్సవ కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రవి , భూక్యా సురేష్ నాయక్ ,ఆత్మ కమిటీ డైరెక్టర్ చారీ , వెంపటి వెంకన్న ,అప్పలనేని తారక రామారావు మరియు %ఖ. దీ%. నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నేతలు



**సూర్య ప్రతినిధి ఖమ్మం.**
ఖమ్మం శివాలయంసెంటర్,రేవంతి సెంటర్,వీడియోస్ కాలనీ నందు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో చిరుమామిళ్ల రవికిరణ్,ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి ప్రసన్న సాయికిరణ్,ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు పోట్ల శ్రీకాంత్,పిల్లి శేఖర్, వంగవీటి శ్రీను,సాగర్,శ్రీనివాస్,ఉస్మాన్,త్రిలోక్,శైలజ, కొమ్ము విజేత,సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రథసారథి ఎవరు?

## -జిల్లా పార్టీకి తెలియకుండా వేసిన మండల కమిటీలు రద్దు

## -అందరి సమన్వయంతోనే పార్టీ అభివృద్ధి.. తాత

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



దశబ్ద కాలం పాటు ఎదురులేకుండా తనదైన శైలిలోని రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీకి మండల రథసారధి కరువైనారు .రథసారథిఎవరు? అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే నాధుడే లేడని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మదిలో మేధులుతున్న సమస్య. మండలంలోఎంతో బలంగా ఉన్న పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేసేది ఎవరు.ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరిస్తున్న తీరు పట్ల కార్యకర్తల్లో ఒకతకు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 27 గ్రామపంచాయతీ లల్లో ఆనాడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒకటి నాలుగు మినహా మొత్తముయు బి ఆర్ఎస్ పార్టీ ఖాతాలోనే ఉండేవి.2023లోజరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గెలవడంతో ఆనాడు ఉన్న క్రీయ శీలక నాయకులు పదవుల యామోహంతో పార్టీ మారినగాని నాటి నుండి నేటి వరకు కార్యకర్తలు అధోర పడకుండా నేనున్నానంటూ మాజీ జెడ్పిటిసి పోట్ల కవిత, జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.నిబద్ధతగా పార్టీ జెండా కింద పని చేసే విధంగా ఉన్న మండలంలోని కార్యకర్తలను మూడు ముక్కలాటగా ప్రస్తుతం ముగ్గురి మధ్య నలిగి పోతున్నారు. వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రవతి,లకావత్ గిరిబాబు,స్వర్గీయ బానోత్ మదన్ లాల్ సతీమణి మంజుల ఎవరికి వారే కార్యకర్తల వెంట మేమున్నామంటూ ప్రచారం చేసుకుంటున్నారు.ఈ తరుణంలోనే జిల్లా పార్టీ ఆదేశాలు లేకుండా సొంత ఎజెండాలతో ప్రచారం చేసుకోవడం పట్ల కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోయినగాని జిల్లా పార్టీ అధ్యక్షులు ఏం ఎల్ సి తాత మధు,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఉన్నరన్న ధైర్యంతో ఇప్పటికీ వరకు కార్యకర్తలు గ్రామాలలో చెక్కుచెదరకుండా బలంగా ఉన్నారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా దీటుగా ఎదుర్కోవాలని గతంలో గెలిచిన పంచాయితీ లు గెలవాలని కోరుతున్నారు.ఈ నేపథ్యంలోనే కార్యకర్తలకు అండగా ఉండేందుకు జిల్లా కమిటీ త్వరగా నిర్ణయం తీసుకొని మండల రక్షకుడిని ఏర్పాటు చేయాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. జిల్లా కమిటీ ఆమోదం లేకుండా ఇటీవల వేసిన మండల కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరి సమావేశంలో ఆదేశించారు. పార్టీ ఏజెండా లేకుండా, అనుమతి లేకుండా జిల్లా నాయకత్వం ఎవరు గ్రామాలలో ప్రచారం చేయొద్దని ఎవరికి వారే ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే కార్యకర్తలు అయోమయానికి గురవుతారని ఎలాంటి నిర్ణయాలు చేయకూడదని జిల్లావ్యాప్తంగా ఇదే నిర్ణయం అని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం వైరా నియోజకవర్గంలోనే పలు మండలాల్లో వేసిన మండల కమిటీతో పాటు కొణిజర్ల మండల లో వేసిన కమిటీనీ రద్దుచేస్తూన్నట్లు జిల్లా అధ్యక్షులు ప్రకటించారు. పార్టీకార్యకర్తలనుండి మండల జిల్లా నాయకులు,జిల్లా నాయకులు వరకు ఎవరు కూడా పార్టీ గీత దాటద్దని,అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఆయన తాతా మధు హెచ్చరించారు.

# గణపతి లడ్డు ...అదరహో

**-తల్లాడ మండలంలో ఆల్ టైం రికార్డ్**
**-1,12,316"లధర పలికిన మిట్టపల్లిలో గణేశుడి లడ్డు,-ఉత్కంఠంగా సాగిన వేలం పాట**
**-దక్కించుకున్న"నలజాల ఉదయ్-సౌమ్య" దంపతులు**

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-



మండల పరిధిలోని కొత్త మిట్టపల్లి గ్రామంలోనీ మెయిన్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన గణపయ్య నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగింది.మరోవైపు గణనాథుడి లడ్డూ వేలం ప్రక్రియ కూడా జోరుగా కొనసాగింది.ఆది దేవుడైన గణపతి ప్రసాదాన్ని సొంతం చేసుకోవడానికి భక్తులు పోటీపడ్డారు.ఇందుకోసం ఎంతైనా వెచ్చించడానికి వెనకాడ లేదు. విఘ్నాలను దూరం చేసే గణేషుడికి లడ్డు ప్రసాదం అంటే ఎంతో ఇష్టం.ఈ విషయాన్ని మన పురాణాలు కూడా చెబుతున్నాయి.వినాయక చవితి పర్వదినాన స్వామివారికి లడ్డులను నైవేద్యంగా సమర్పించి.. తమ కోరికలు విన్నవిం చుకుంటే..అవి తీరుతాయని నమ్మకం.. అందుకే గణనాథుడికి లడ్డును ప్రసాదంగా సమర్పిస్తుంటారు.ఈ లడ్డుని నవరాత్రులు పూజలు చేసి స్వామివారికి ప్రసాదంగా పెడుతుంటారు.గణేష్ నిమజ్జనాని కంటే ముందు గణనాథుడికి ఎంతో ఇష్టమైన ఈ లడ్డుకి వేలంపాట నిర్వహిస్తారు. ఉత్కంఠంగా సాగే ఈ వేలం పాటలో లడ్డుని చేచిక్కి ంచుకుంటే శుభం జరుగుతుంది అని భక్తుల నమ్మకం.అందుకోసం పోటీపడి మరి భక్తులు ప్రసాదాన్ని దక్కించుకుంటారు.తాజాగా మిట్టపల్లి లోని గణపతి లడ్డూ తల్లాడ మండల చరిత్రలోనే రికార్డు స్థాయి ధర పలికింది.గతంలో ఎన్నడూ లేని విధంగా గణపతి లడ్డూ రూ. 1,12,316 పలికింది.గతేడాది ఇక్కడ గణపతి లడ్డూ ర -5016 పలికింది. అయితే ఈసారి మాత్రం 1,12,316 ధర పలకడం గమనార్హం.ఉత్కంఠంగా సాగిన ఈ వేలం పాటలోఈ లడ్డు ప్రసాదాన్ని గ్రామానికి చెందిన నలజాల శ్రీనివాస రావు- సుజాత దంపతుల కుమారుడు ఉదయ్-సౌమ్య దంపతులు దక్కించుకున్నారు.12 కేజీల లడ్డు ప్రసాదాన్ని గణపయ్యకు నైవేద్యంగా రామానుజవరం గ్రామానికి చెందిన యన్నం శ్రీనివాసరెడ్డి- శ్రీలక్ష్మి దంపతులు ఇవ్వగా,వేదమంత్రాలు నడుమ వేలం పాటలో దక్కించుకున్న ఉదయ్-సౌమ్య దంపతులకు కమిటీ వారు అందజేశారు.

## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాల లో ఘనంగా గురుపూజోత్సవం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గురుపూ జోత్సవం దినోత్సవాన్ని విశేష ఉత్సాహంతో, అద్భుతమైన వేడుకలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ , వైస్ ప్రిన్సిపాల్ చైతన్య , అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్ లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ "గురువు అనేది విద్యార్థుల జీవితాన్ని మార్గగల శక్తి" అని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఆలోచనలను స్మరించుకుంటూ, గురువుల యొక్క త్యాగం, కృషి, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు.అలాగే ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలసి పాల్గొని వేడుకను మరింత గౌరవప్రదంగా మార్చారు. ఉత్సాహభరితమైన వాతావరణంలో గ్రూప్ దినోత్సవం విజయవంతంగా ముగిసింది.

# శోభాయాత్రను విజయవంతం చేశారు

**-ఏదులాపురం మున్సిపాలిటీ 6వ వార్డు సాయి ప్రభాత్ నగర్ 2 రచ్చబండ సెంటర్.**

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



శోభాయాత్రనువిజయవంతం చేశారు.ఏదులాపురం మున్సి పాలిటీ 6వ వార్డు సాయి ప్రభాత్ నగర్ 2 రచ్చబండ సెంటర్ శుక్రవారం సాయం త్రం శ్రీ వినాయక విగ్రహాల సామూహిక నిమజ్జన కార్యక్ర మం జరిగింది . సాయి ప్రభాత్ నగర్ 2 కాలనీ ప్రజలు లో జరిగిన వీడ్కోలు బహిరంగ సభ కార్యక్రమాని విజయవంతం చేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలు అందుకొని మున్నేరుడికి నిమజ్జన శోభాయాత్ర ఊరేగింపుతో పయనమయ్యాడు. నిమజ్జన శోభాయాత్రలో మతాబులు, కాంతులు, సినిమా డబ్బులు ముత్యాలు శోభాయాత్రలో భక్తులు కేరింతలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ప్రసాద్, గణేష్ మండప కమిటీ సభ్యులు సాయి ప్రభాత్ నగర్ 2 రచ్చబండ సెంటర్, తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్టీల తగ్గింపు దేశ చరిత్రలో చరిత్రాత్మకం

## : బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

## పేద,మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపిన మోదీ సర్కార్





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

56 వ వస్తు సేవల పన్నుల మండలి సమావేశంలో మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పేదల మధ్యతరగతి కుటుంబాలకు,రైతులకు వరంగా మారనున్నాయని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణ ప్రజలకు ముందే బతుకమ్మ,దసరా పండుగ వచ్చిందన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పన్నుల రూపంలో ప్రజల నుండి డబ్బులూ కొల్లగొట్టి వారి జీవితాలు చీకట్లోకి నెట్టివేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.మొన్నటి వరకు జీఎస్టీ బిల్లులు పైన రాద్దాంతం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పేద ప్రజలకు ఉపయోగపడేలా పన్నులు తగ్గింపు చేస్తే జీర్ణించుకోలేక రాష్ట్రాలకు తీవ్ర నష్టం అంటూ మళ్ళీ కొత్త పాట ఎత్తుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మోడీ ప్రభుత్వం 1 జూలై,2017, నుండి తీసుకువచ్చిన వస్తు సేవల పన్నుల బిల్లు భారతదేశంలో ఒక ఆర్థిక విప్లవం తీసుక వచ్చిందని తెలియజేశారు.వస్తు సేవల పన్నుల మండలి సమావేశంలో మోడీ ప్రభుత్వం పేద,మధ్యతగతి,రైతులకు ఉపయోగపడేలా తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతమైనవని అభిప్రాయ పడ్డారు.అనేక నిత్యావసర వస్తువుల పై పన్ను తగ్గింపి ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపడం ఖాయమని చెప్పారు.ఏకంగా 28% శ్లాబ్ ను తీసివేసి అందులోని వస్తువులను 18% శ్లాబ్ లో,12% శ్లాబ్ ను తీసివేసి వాటిని 5% శ్లాబ్ లో చేర్చడం,అనేక వస్తువుల పై జీరో శాతం పన్నులు ఉండటం పేద ప్రజలకి ఊరటనిస్తుందని,ముఖ్యంగా రైతువారి పరికరాల పన్నులను 5% శ్లాబ్ లో చేర్చడం రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు.ఆరోగ్య సంరక్షణలో వ్యక్తిగత,ఆరోగ్య బీమా పాలసీ ల పైన 18% వున్న పన్నులను పూర్తిగా ఎత్తివేసి జీరో శాతం చేయడం గర్వించదగ్గ విషయమని, ఆటోమొబైల్ రంగంలో 1200 సీసీ లోపు అన్ని రకాల కార్ల పైన 28% పన్నులను 18% శ్లాబ్ లో చేర్చడంతో గొప్ప నిర్ణయంగా అభివర్ణించారు.మోడీ నిర్ణయాల పట్ల భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఉపేందర్ రెడ్డి తెలిపారు.

# 'గంగదేవి చెరువు'లో ఘనంగా నిమజ్జనం..

**- ఘనమైన పూజలు అందుకున్న బొజ్జగణపయ్య**

**- ఘాట్ ను పరిశీలించిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**- వైభవంగా కొనసాగిన శోభాయాత్ర**

**- అర్థరాత్రి వరకు కొనసాగిన నిమజ్జనం**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

తొమ్మిది రోజులుగా ఘనమైన పూజలందుకున్న గణనాథుడు ఎట్టకేలకు పూజల అనంతరం గంగమ్మ వడికి చేరాడు. శుక్రవారం మండలంలో వినాయక విగ్రహాలను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఘనంగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, ఎస్సై నాగరాజుతో కలిసి నిమజ్జనం ఘాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని సిబ్బందికి సూచించారు. సుమారు మండలవ్యాప్తంగా ఉన్న విగ్రహాలు 100పైచిలుకు, సూర్యాపేట జిల్లాలనుంచి కూడా విగ్రహాలు రావచ్చని ఎల్లవేళలా నిమజ్జనం పూర్తయ్యే వరకు విధులలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడకూడా చిన్న అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా పకడ్బందీగా చూడాలని కోరారు. గజఈతగాళ్లు కూడా విగ్రహాలు గంగలో నిమజ్జనం చేసే సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు. విధులలో ఉన్న పంచాయతీల కార్యదర్శులు, రెవెన్యూ, ఫైర్, పోలీస్ సిబ్బంది భక్తులను ఎప్పటికప్పుడు తరలించాలని, బారికేడ్ల వరకు రానీయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య సిబ్బంది ఏర్పాటు చేసిన మెడికల్ ప్రత్యేక క్యాంపును ఆయన సందర్శించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పంచాయతీల కార్యదర్శులు, గంగబండతండ ఉపేందర్, ఈశ్వరమాధారం సతీష్, కేశ్వాపురం అశోక్, ఎర్రగడ్డ తండా రమేష్, భగత్ వీడ్ తిరపతయ్య, ఫైర్ సిబ్బంది, రెవెన్యూ, వైద్యారోగ్య తదితర శాఖల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సాయి, సత్యం, భిక్షం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని ఆశీస్సులు ప్రజల పై ఉండాలి:యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ

**-వైభవంగా గణేష్ శోభాయాత్ర**



**కూసుమంచి సూర్య న్యూస్....**

విజ్ఞానం,వినయం,సకల శుభాలకు ప్రతీకగా భక్తులు కొలిచే గణనాథుడి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద సంఘ సభ్యులు,భక్తులతో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వేద మంత్రోచ్చారణ నడుమ ప్రజలందరూ సుఖ సంతోషాలు,అష్టైశ్వర్యాలతో రైతులు సిరిసంపదలు, పాడిపంటలతో ఆరోగ్యంగా జీవించాలని ఆయన కోరారు.అనంతరం పోటాపోటీగా సాగిన లడ్డు వేలం పాటలో పది హేను వేల రూపాయలకు లడ్డును వెంకటరమణ కైవసం చేసుకున్నారు.తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన గణేష్ ఉత్సవాలు ఆఖరి రోజున గణనాథుని నృత్య కోలాటం నడుమ ఊరేగింపు శోభాయాత్ర కోలాహలంగా జరిగింది.డిజే డాన్స్ లతో మహిళలు,యువకులు ఉత్సాహంగా శోభయాత్రలో పాల్గొన్నారు.తదుపరి చెరువులో గణనాధుని నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు.బై బై గంగమ్మ అంటూ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,శివాలయం డైరెక్టర్ చెన్ను రవి,ఆడేపు వీరబాబు,శ్రీకాంత్,ఆడేపు వినోద్,మార్గం నవీన్, ఆడేపు ఉపేందర్,ఆళ్లగడప భిక్షం, బక్కయ్య, ఆడేపు వెంకటేష్,నాగరాజు, గణేష్,కవిత,బూదేమ్మ,మార్గం స్వాతి,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ లో విఘ్నేశ్వరుడి మహా అన్నదాన కార్యక్రమం

**- ప్రారంభించిన ఎస్సై డి హరిత.**





**కల్లూరు,సెప్టెంబర్05(సూర్య న్యూస్):**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీ లో ఏర్పాటుచేసిన గణనాధుని పూజా కార్యక్రమాలలో భాగంగా,శుక్రు వారం మహా అన్నదాన కార్యక్రమాన్ని శాంతినగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై డి హరిత హాజరయ్యారు. ముందుగా గణనాధుని పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు, అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సై డి హరిత ను శాంతినగర్ మహిళా భక్తులు శాలువా తో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో శాంతినగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మల్లాది బసవయ్య, కన్నెపోగు విజయ్, రావూరి శ్రీను, కాకాటి రాము, నడ్డి వెంకటేశ్వర్లు , ఖమ్మంపాటి వెంకటకృష్ణ, నన్నేపోగు వెంకటేశ్వర్లు, కిన్నెర మల్లయ్య, కాకాటి నరసింహారావు, జిల్లా తిరుమలరావు, వైస్, కంటిపూడి గోవర్ధన్, అప్పారావు, వెంకీ, నవీన్, అఖిల్, అనిల్ , ఖమ్మంపాటి గోపి, మేడి కిషోర్, కాకటి గోపి , కంచపోగు గోపి , కిన్నెర వెంకటేశ్వరావు, ఖమ్మంపాటి శ్రీనివాసరావు శాంతినగర్ మహిళలు హాజరయ్యారు.

# బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తే ప్రళయమే

**-బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ ను 9 వ షెడ్యూల్ లో చేర్చాలి**
**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు**
**-శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక ఖమ్మం నగరంలోని ఖానాపురంలో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జిల్లా అద్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో ప్రళయం సృష్టిస్తామని తెలియచేశారు.రాజ్యాంగం లోని 9 షెడ్యూల్ లో చేర్చి 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జనాభాలో 56శాతం ఉన్న ప్రజలకు న్యాయం చేయటం కోసం అందరూ సహకరించాలని లేకుంటే ఏ రాజకీయ పార్టీని వదిలిపెట్టమని ఆ పార్టీలను శాశ్వతంగా బీసీలకు దూరం చేస్తామని బీసీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి మాట్లాడుతూ సంఘ నిర్మాణ కోసం ప్రతి కార్యకర్త బీసీ బిడ్డ ముందుకు రావాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లా కార్యదర్శిగా మసనం శివరామకృష్ణను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ తనని కార్యదర్శిగా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి, కార్యనిర్వక అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, సీనియర్ నాయకులు బొడ్డు కృష్ణ, మోడేపల్లి వెంకటాచారి, ఎనుముల రాము యాదవ్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు రచ్చ శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, పులిపాటి సంపత్, గుడ్ల శ్రీను, దరిపల్లి సాంబయ్య, చందా వీరభద్రం, అమృతం మల్లికార్జున్, కమర్థపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# డాక్టరేట్ పట్టా అందుకున్న జర్నలిస్టు బాబురావు

**-అంబేద్కర్ జాతీయ అవార్డు ప్రధానం**
**-అమెరికా,ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో డాక్టరేట్ ప్రధానం.**

**కొణిజర్లసూర్య (మేజర్ న్యూస్)**




ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే( ఐ జే యు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఆంధ్ర ప్రభ రిపోర్టర్ మోటపోతుల బాబురావుకి అరుదైన గౌరవం దక్కింది.శుక్రవారం ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలోనీ ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలోబాబురావుకు డాక్టరేట్ తో పాటు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుని యొక్క నేషనల్ అవార్డు ప్రముఖుల చేత అందుకున్నారు.డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లు అమెరికా,ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ అవార్డులను ప్రధానం చేశారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రధాన బాధ్యులు వైస్ ఛాన్సర్ డాక్టర్ ఆమోస్ జేమ్స్ చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వైయస్ చిన్నారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిరథ మహారాజుల సమక్షంలో ఈ అవార్డులను పొందారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ సామాన్యుడైన నాకు ఇంత గొప్ప డాక్టరేట్ తో పాటు జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.ఈ అవార్డులతో నా బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఈ అవార్డులను తమ తల్లిదం డ్రులకు తమ సతీమణికి అంకిత మిస్తున్నట్లు బాబురావు చెప్పారు.అంతే కాకుండా మండలంలోని మారుమూల గ్రామమైన సింగరాయపాలెం గ్రామంలో జన్మించిన నాకు ఈ అవార్డులు రావడం సంతోషంతోపాటు గ్రామానికి రుణపడి ఉన్నానని ఆయన అభిప్రాయం వ్యక్తం తను చేసే సేవా కార్యక్రమంలో ఎంతోమంది ప్రోత్సహిస్తున్నారని తనకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్క ఆత్మీయులకు బంధువులు మిత్రులు స్నేహితుల పుర ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గంగా ప్రవేశం చేసిన హనుమాన్ నగర్ గణనాథుడు

**– వైభోగమేతంగా హనుమాన్ నగర్ గణేశుని శోభ యాత్ర**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



విఎం బంజర్ హనుమాన్ నగర్ లో వినాయక చవితి నవ రాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభోగంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో హనుమాన్ నగర్ వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలోని వినాయకుడు 9 రోజులు పూజలు అందుకుని గంగమ్మ వడికి నిమర్జన శోభ యాత్ర ఊరేగింపుతో పయనమైయ్యాడు. హనుమాన్ నగర్ గణేష్ మండప కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి అత్యంత భక్తి శ్రద్దలతో వినాయక నిమర్జన శోభ యాత్రతో గణేశుని గంగమ్మ వడికి చేర్చి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ముగించారు. స్వామివారు ప్రత్యేక అలంకరణతో దేదిప్యమానంగా వెలుగొందుతూ విద్యుత్ కాంతులలో భక్తులకు కన్నుల విందుగా దర్శనమిచ్చాడు. నిమర్జన శోభ యాత్రలో మాతాబుల కాంతులు ధ్వనులతో, తీన్ మార్ డప్పులకు లయబద్ధ నృత్యాలు చేస్తూ శోభ యాత్రలో భక్తులు కేరింతలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిం బంజర్, పెనుబల్లి గ్రామ పురావిధుల్లో ఊరేగుతున్న పార్వతి పుత్రుడుకి భక్తులు స్వామి వారికి నీలారబోసి పాదాలు కడిగి గణపతికి దీప నైవేద్య సమర్పించి హరతులు పట్టారు. నవ రాత్రి పూజలు అందుకున్న వినాయకుడు చెంత వున్న 9 కేజీల మహాలడ్డు ప్రసాదాన్ని కమిటీ నిర్వహించిన వేలం పాటలో భక్తులు చీదరాల సుబ్బారావు రూ.10,116 లకు దక్కించుకుంన్నారు. ఏఎస్ఐ ఐ. చెన్నారావు, కానిస్టేబుల్స్ కే. సురేష్, బి. వెంకటేశ్వరావు, కమిటీ పెద్దలు, లడ్డు ప్రసాదాన్ని చీదరాల సుబ్బారావు కి అందించారు. హనుమాన్ నగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పూజారులు శ్రీరంగం నరసింహ చార్యులు, శ్రీరంగం శ్రీనివాస చార్యులువేద మంత్రాలతో శాస్త్రృత్తంగా శోభయాత్రను విజయ వంతంగా పూర్తి చేసి విగ్నేశ్వరుడిని గంగమ్మ వడికి చేర్చి నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ దాతలు గుగులోతు హనుమాన్ శిరీషా దంపతులు, సహాయ సహకారకులు కొప్పుల గోవిందరావు, గణేష్ మండప కమిటీ సభ్యులు మల్లెల శ్రీనివాసులు, కారుమంచి ఆనంద్, వంగా చెన్నారావు, వంగ ముత్యాలరావు, మల్లెల సాయిరామ్, మల్లెల నరసింహారావు, వాకా మధు, వెంకీ, భాస్కర్, బోడ వెంకటేశ్వరావు, కిరణ్, కిషోర్, నాగరాజు, నవనీత రెడ్డి, బాల గణేష్, ఇనుమల సాంబశివరావు, పెద్దబ్రోలు, ప్రసాద్, నాగ పూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు తగ్గించటం పేదలకు వరం

**-మోడీ చిత్ర పటం కు పాలాభిషేకం**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జీఎస్టీ తగ్గింపు పేదల వరంలాంటిదని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కోన్నారు. జీఎస్టీ పన్నుల శాతం ను తగ్గింపు పట్ల పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు.శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రధాని నరేంద్రమోడీ చిత్ర పటం కు పూలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని మోడీ అనేక వస్తువుల పై పన్నులను తగ్గించారని అన్నారు.పేద ప్రజలకు మరియు చిరు వ్యాపారులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు.పేద ప్రజలకు సంక్షేమమే బీజేపీ లక్ష్యం అన్నారు.అన్ని వర్గాల వారికి న్యాయం చేసేలా పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పారీ నాయకులు భువనాసి దురారావు,మన్నె కృపారావు,మల్లెబోయిన గోవిందరావు,షర్ఫుద్దీన్, బాజా రామకృష్ణ,కొండ హర్ష తంగేళ్ల సతీష్,కళ్యాణం నాగేశ్వరరావు, కందిరబోయిన వెంకటరమణ,సూరేపల్లి జ్ఞాన రత్నం,గెల్ల చక్రపాణి, పిట్టల సూరిబాబు లక్ష్మీనారాయణ కడంగి వెంకటేశ్వర్లు శేషగిరి వీరబాబు,నాగ సాయి, భూలక్ష్మి,గోపి,రామకృష్ణ, నాగరాజు,బొల్లా వెంకటేశ్వర్లు క్రాంతి,శ్రీను,కాశయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు గా చలపతిరావు కు గుర్తింపు

**-సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు..సన్మానం**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ఆచార్లగూడెం,ఆరెగూడెం, కోనాయిగూడెం గ్రామాలు ఉన్నాయి.బడిలో విద్యార్థుల సంఖ్య కోసం ఉపాధ్యాయులు మూడు గ్రామాలకు సొంత ఖర్చులతో ఆటోలు ఏర్పాటు చేశారు.అంతే కాకుండా విద్యార్థులకు ఉదయం... సాయంత్రం రెండు పూటలా బోధించేందుకు ట్యూటర్ ను ఏర్పాటు చేశారు.దీని వలన విద్యార్థుల సంఖ్య పెరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేస్తున్న కృషి ని రాష్ట్ర అధికార యంత్రాంగం గుర్తించింది.సీఎం దృష్టికి ఈ విషయం చేరటంతో శుక్రవారం హైద్రాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఆరెగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ.చలపతిరావు ను ప్రత్యే కంగా పిలిపించి సీఎం అభినందించారు.ఉత్తమ ఉపాధ్యా యుడిగా అవార్డును అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రస్థాయిలో అవార్డును సీఎం చేతుల మీదుగా అందుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు సహకారంతో సాధ్యమవుతుందని పేర్కొన్నారు.